తెలంగాణ శాసనసభ

దినపత్రికలో
అన్నిరకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం

సంప్రదించండి: 9100900931



TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 179 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | బుధవారం 04 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-


# హైదరాబాద్‌ను టోక్యో, న్యూయార్క్ నగరాలతో పోటీ పడేలా చేస్తాం



- హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం
- ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మిస్తున్నామని వెల్లడి
- కాంగ్రెస్ వచ్చాక రియల్ ఎస్టేట్ వ్యాపారం 29 శాతం పెరిగిందన్న సీఎం

శాసనసభ / హైదరాబాద్ : లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుందని, టోక్యో, న్యూయార్క్ నగరాలతో పోటీ పడేలా చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రైజింగ్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రూ.7 వేల కోట్లతో నగరంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మిగతా »»3లో

# సుప్రీం కోర్టు, న్యాయమూర్తులకు ధన్యవాదాలు



ఢిల్లీ / శాసనసభ : రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు.

మిగతా »»3లో

## అత్యవసరమైతే నా నెంబర్‌కు ఫోన్ చేయండి

### విద్యార్థుల కోసం ఫోన్ నెంబర్ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి

- విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దని విజ్ఞప్తి
- ర్యాంకుల పేరిట కాలేజీలు ఒత్తిడికి గురి చేయవద్దని సూచన
- అవసరమైతే తన ఆఫీసు నెంబర్ 86880 07954కు ఫోన్ చేయాలని సూచన



శాసనసభ / హైదరాబాద్ : రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ కాలేజీలలో విద్యార్థుల ఆత్మహత్యలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తీవ్ర ఆవేదనకు గురి చేశాయి. ఈ ఘటనలు చదువు పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేయడం వల్ల జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలల యాజమాన్యాలు తమ విధానాలను మార్చుకుని విద్యార్థులపై ఒత్తిడి లేకుండా చూడాలని సూచించారు.

మిగతా »»3లో

## లక్ష తప్పుడు కేసులు పెట్టించినా..

# ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటా



- తప్పుడు కేసులు బనాయించడమే నీకు చేతనవుతుందని ఆగ్రహం
- నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు కేసులు పెట్టిస్తున్నారని ఆరోపణ
- లక్ష కేసులు పెట్టించినా ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపేది లేదని స్పష్టీకరణ

శాసనసభ / హైదరాబాద్ : రేవంత్ రెడ్డీ... నీకు చేతనైంది తప్పు చేసి దబాయించడం...తప్పుడు కేసులు బనాయించడమే కదా అంటూ బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ట్వీట్ చేశారు. "అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు,

మిగతా »»3లో

## హైడ్రాకు భారీగా నిధులు విడుదల చేసిన ప్రభుత్వం




- రూ.50 కోట్ల నిధులు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ
- కార్యాలయ నిర్వహణ, వాహనాల కొనుగోలు కోసం నిధుల విడుదల

మిగతా »»3లో

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ డేట్ వచ్చేసింది సీఎం చేతుల మీదుగా ఆరోజే శ్రీకారం

- ఈ నెల 5వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం
- రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపన
- ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
- 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

మిగతా »»3లో

నియోజకవర్గానికి 3500 ఇళ్లు : అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు.

## "బిల్డ్ నౌ" భవనాలు, లే అవుట్ల అనుమతుల కోసం కొత్త పోర్టల్




- లే అవుట్లు, హైరైజ్ భవనాల డ్రాయింగ్ వేగంగా స్క్రుటినీ
- సందేహాలు నివృత్తి చేసేందుకు ఏఐ ఆధారిత చాట్ సదుపాయం

శాసనసభ / హైదరాబాద్ : భవనాలు, లే అవుట్ల అనుమతుల కోసం నూతన ఆన్‌లైన్ వ్యవస్థ 'బిల్డ్ నౌ' సిద్ధం చేసినట్లు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. వివిధ వర్గాలకు శిక్షణ ఇచ్చి ఫిబ్రవరి 1 నుంచి బిల్డ్ నౌ సాఫ్ట్‌వేర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు. కొత్త విధానంలో డ్రాయింగ్ పరిశీలన, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ మరింత వేగం కానుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. భవనం, లే అవుట్ ప్లాన్‌ను ఆగ్మెంటెడ్ రియాల్టీతో త్రీడీ విధానంతో చూసే అవకాశం కూడా ఉంటుందని వివరించారు.

మిగతా »»3లో

## బ్యాంకింగ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం..

### ఒక ఖాతాకు ఇక నలుగురు నామినీలు



ఢిల్లీ / శాసనసభ :బ్యాంకు వినియోగదారు తన ఖాతాకు నలుగురు నామినీలను అనుసంధానం చేసేందుకు వీలు కల్పించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. దీంతో పాటు పలు కీలక ప్రతిపాదనలతో తీసుకొచ్చిన బ్యాంకింగ్ చట్టాలు (సవరణ) బిల్లు-2024ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సభ ముందు ప్రవేశపెట్టగామూజువాణి ఓటు తో ఆమోదం పొందింది. ప్రస్తుతం బ్యాంకు ఖాతాకు ఒక నామినీని మాత్రమే ఎంచుకునే అవకాశం ఉంది.

మిగతా »»3లో

### ఇండియా కూటమి చీఫ్‌గా మమతా బెనర్జీ..

## "గుడ్ జోక్" అంటూ కాంగ్రెస్ ఎద్దేవా..



ఢిల్లీ / శాసనసభ : హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి తర్వాత, ఇండియా కూటమిలో విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ నాయకత్వంపై ఆప్, తృణమూల్ కాంగ్రెస్ సందేహాలను వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలా ఉంటే, మమతా బెనర్జీని ఇండియా కూటమి చీఫ్‌గా నియమించాలని తృణమూల్ ఎంపీ కీర్తి ఆజాద్ కొత్త చర్చని లేవదీశారు. ప్రధాని మోడీని ఎదుర్కొనేందుకు మమతా బెనర్జీ సరైన వ్యక్తి అని, ఆమెకు ఆ రికార్డు ఉందని అన్నారు.

మిగతా »»3లో

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తలసాని శ్రీనివాస్ యాదవ్..



శాసనసభ / హైదరాబాద్ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ కలిశారు.

# ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి అటవీ అనుమతులు



**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టి రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో ఉత్తర భాగానికి అటవీ పరమైన అనుమతులను కేంద్రం మంజూరు చేసింది.రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగంలో నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న అటవీ భూములకు సంబంధించి అనుమతి ఇస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర అటవీశాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ కైలాష్ భీమ్ రావ్ భవర్ లేఖ రాశారని రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలో అటవీ అనుమతులు కోరుతూ గత జూలై 26న కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. గత సెప్టెంబర్ 19న జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సూత్రప్రాయంగా ఆమోదించినట్లు కేంద్రం సమాచారం ఇచ్చిందని మంత్రి కోమటి రెడ్డి తెలిపారు. దీని ప్రకారం మెదక్ జిల్లాలో 35.5882 హెక్టార్లు, సిద్దిపేట జిల్లాలో 28.2544 హెక్టార్లు, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 8.511 హెక్టార్లతోపాటు మొత్తం మూడు జిల్లాల్లో కలిపి 72.3536 హెక్టార్ల అటవీ భూమిని భారత్‌మాల పరియోజన ఫేజ్-1 కింద హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ (హెచ్‌ఆర్‌ఆర్‌ఆర్) నిర్మాణానికి అనుమతిస్తున్నట్లు లేఖలో తెలిపారన్నారు. వివిధ నిబంధనల అమలుకు అనుగుణంగా అటవీ అనుమతులు లోబడి భూసేకరణ చేస్తామని పర్యావరణ మంత్రిత్వ శాఖకు తెలియజేసినట్లు మంత్రి తెలిపారు. అటవీ అనుమతుల సమస్య తీరడంతో ఇక ఎన్.హెచ్.ఏ.ఐ వద్ద పెండింగ్ లో ఉన్న టెక్నికల్ అప్రూవల్ వస్తే.. వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు మార్గం సుగమం అవుతుందని మంత్రి వివరించారు.ఇప్పటి వరకూ ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణం కోసం 90 శాతం భూసేకరణ పూర్తయ్యిందని మంత్రి కోమటి రెడ్డి తెలిపారు. కొన్ని చిన్న కోర్టు కేసులను త్వరలో పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటామని తెలిపారు. ఇప్పుడు కేంద్ర అటవీ పర్యావరణశాఖ అనుమతులు రావడం పట్ల హర్షంవ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక అడుగు..

## 5 నిమిషాల్లో డ్రాయింగ్ స్క్రూటీనీ



**శాసనసభ / హైదరాబాద్ :** సెక్రటేరియట్‌లో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు మంత్రి శ్రీధర్ బాబు. తెలంగాణ ప్రభుత్వం యొక్క నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ.ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటినీ వ్యవస్థ ఇది. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూటినీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుంది. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థ.ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, ఆధునాతన వ్యవస్థ భారత దేశంలోనే అత్యంత వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటినీ వ్యవస్థగా బిల్డ్ నౌ నిలుస్తుంది. అత్యాదునిక టెక్నాలజీతో ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. ఈ కొత్త వ్యవస్థ అనేక విప్లవాత్మక లక్షణాలను కలిగిఉంది: బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూటినీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి ప్రక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ ఫేస్ ఇది. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుంది.అయితే ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇంకమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, గత 15 సంవత్సరాలుగా తెలంగాణ అనివాల్ గ్రోత్ రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్న. ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు శ్రీధర్‌బాబు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హూమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు.అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వార్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్కైర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత అడ్మినిస్ట్రేషన్ రిఫామ్స్ తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరలీకృతం చేస్తాము.' అని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# రూ.2.5 కోట్ల విలువైన 21 కార్లు మాయం..

## ఈజీగా మోసాలు చేస్తున్న కి'లేడీ



**శాసనసభ /హైదరాబాద్ :** ప్రస్తుతం రకరకాల మోసాలు వెలుగుచూస్తున్నాయి. ఈజీ మనీకి అలవాటుపడిన కొందరు అమాయకులను టార్గెట్‌గా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా.. హైదరాబాద్‌లో ఓ మహిళా రూ.రెండున్నర కోట్ల విలువైన 21 కార్లను కొట్టేసింది. చాలా ఈజీగా కార్ల యజమానులకు టోకరా వేసింది. అద్దె ఆశ చూపించి రెండు నెలల కాలంలోనే కార్లు కొట్టేసింది. పక్కా నిఘా ఉంచిన పోలీసులు ముఠా గుట్టు రట్టు చేశారు.మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి టెలికాంనగర్‌లోకు చెందిన జూపూడి ఉష గృహిణి. ఈమెకు షేక్‌పేట నాలాకు చెందిన డ్రైవర్ తుడుముల మల్లేష్ పరిచయమయ్యాడు. ఈజీగా డబ్బులు సంపాదించేందుకు మోసాల బాట పట్టారు. నగరంలో పలువురి వద్ద కార్లను రెంట్‌కు తీసుకున్నారు. ఆ కార్లను అత్తాపూర్‌లో ఉంటున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన సాగర్‌పాటిల్, జమనే అనిల్ కుమార్ అనే వ్యక్తులకు విక్రయించేవారు.చాలా చౌకగా.. రూ. 2 లక్షల నుంచి రూ.3 లక్షలకు వాటిని అమ్మేసి సొమ్ము చేసుకునేవారు.కార్ల యజమానులు తమ కార్ల గురించి నిలదీయగా.. మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీసేవారు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. గత నెల 10న రాయదుర్గం పోలీసులను ఆశ్రయించారు. పక్కా నిఘా ఉంచిన పోలీసులు ఉషతోపాటు ఆమెకు సహకరించిన ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.కాగా, ఈ తరహా మోసాలు ఇటీవల కాలంలో నగరంలో ఎక్కువయ్యాయి. బీఎన్ రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన ఓ రెంటల్ కారు యజమాని కారును సైతం ఓ వ్యక్తి అద్దె ప్రతిపాదికన తీసుకెళ్లాడు. ఆ తర్వాత కారును అమ్మేసి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించాడు. బాధిత కారు యజమాని పోలీసులను ఆశ్రయించగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కారును కోర్టు ద్వారా తిరిగి ఇప్పించారు. తన కారును తిరిగి పొందేందుకు సదరు బాధిత కారు యజమాని అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. రెంటల్ కార్ల వ్యాపారం చేసే వారు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. గుడ్డిగా నమ్మి మోసపోవద్దని చెబుతున్నారు. కార్లను తీసుకెళ్లేవారి పూర్తి వివరాలు తెలిస్తేనే అద్దెకు ఇవ్వాలని లేదంటే.. తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# 'ఈసీ నియామక చట్టం'పై విచారణ తప్పుకున్న సీజేఐ



**శాసనసభ / న్యూఢిల్లీ :** ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామానికి సంబంధించిన నూతన చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల విచారణ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా మంగళవారం తప్పుకున్నారు.ఈ నూతన చట్టం ప్రకారం ప్రధానమంత్రి, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన సెలక్షన్ కమిటీ సిఫారసు మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమించాలి. ఈ నిబంధనను సవాల్ చేస్తూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) మరికొంత మంది సుప్రీంకోర్టులో పిటీషన్ వేశారు. సెలక్షన్ కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండటాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ను ప్రధాన న్యాయమూర్తే విచారించడం సబబుకాదనే అభిప్రాయంతో సంజీవ్ ఖన్నా ఈ నిర్ణయం తీసుకున్నారు. జనవరి 6 నుంచి ఈ పిటిషన్ విచారణ ప్రారంభం కానుంది.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ నగర అభివృద్ధి జరిగింది



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నేడు ఎన్టీఆర్ మార్గ్ లో నిర్వహించిన హైదరాబాద్ రైజింగ్ సభలో పాల్గొన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మూసీ పరివాహక ప్రాంతంలో ఒక్కరోజు కాదు నువ్వు, నీ కుటుంబం గుడిసె వేసుకొని జీవించి చూపించన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి ఒక రోజు మూసి తీరంలో నిద్ర చేసి తర్వాత విలాసమైన ప్యాలెస్ లో ఉండటం సరికాదని, మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజల జీవితాలు బాగుపడటం బీఆర్ఎస్‌కి ఇష్టం లేదన్నారు. 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ నగర అభివృద్ధికి పది పైసలు ఖర్చు చేయలేదన్నారు భట్టి విక్రమార్క.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ నగర అభివృద్ధి జరిగిందని, మూసిని జీవ నదిగా మార్చాలని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నదన్నారు భట్టి విక్రమార్క. ఢిల్లీ లాంటి ముప్పు రావొద్దని కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, దేశం గర్వించే విధంగా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయబోతున్నామన్నారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా హైదరాబాద్ ను మార్చాలన్న సంకల్పంతో ప్రణాళికలు రూపొందించామని, నక్లెస్ రోడ్డులో జరిగిన తెలంగాణ రైజింగ్ ఉత్సవాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

# రాజకీయంగా మాదిగలను ముంచింది కాంగ్రెస్ పార్టీ



**శాసనసభ / హైదరాబాద్ :** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంబరాలు ఎవరి కోసం చేస్తున్నారని వారికే అర్థం కావడం లేదని, సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన కొద్ది గంటలకే వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని రేవంత్ రెడ్డి చెప్పారన్నారు. దేశంలోనే వర్గీకరణ చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పిన ముఖ్యమంత్రి ఒక్క అడుగు ముందుకు వేయలేదని, రాజకీయంగా మాదిగలను ముంచింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన మండిపడ్డారు. సబ్ ప్లాన్ ను ముఖ్యమంత్రి నిర్వీర్యం చేస్తుంటే ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ నోరు మెదపడం లేదని, మాలలను ఒక కాంగ్రెస్ నాయకుడు రెచ్చ గొడుతున్నారన్నారు. మాదిగలను ఒక వెట్కపు ముంచి.. మరో వెట్కపు మాలలను రెచ్చ గొడుతున్నారని, ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ విధానం స్పష్టం చేయాలని ఆయన వ్యాఖ్యానించారు.అంబేద్కర్ ను చట్ట సభల్లో అడుగు పెట్టకుండా ఓడించి, అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని, ఏడాది సబ్ ప్లాన్ అమలు తీరు తెన్నులపై రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. 6 అబద్ధాలు, 66 మోసాలతో బిజేపీ వేసిన ఛార్జ్ షీట్ కి కాంగ్రెస్ సమాధానం చెప్పలేకపోతుందన్నారు. అంతేకాకుండా.. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ వ్యవహారంలో కేటీఆర్ ఏమీ సమాధానం చెబుతారని, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్ చెయ్యకుండా పబ్బం గడుపుకున్నారని, ఎస్సీ వర్గీకరణను దేశంలో అమలు చేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతానని రేవంత్ రెడ్డి చెప్పారన్నారు. ఛార్జ్ షీట్ పెట్టే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదు అని ఆయన వ్యాఖ్యానించారు.

# ఫిర్యాదు వచ్చింది.. ఫీల్డ్‌లోకి దిగి రఫ్ఫాడించిన హైడ్రా



**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కులను రక్షించి, వాటిని ఆక్రమణల నుంచి విముక్తి చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక సంస్థ.ఈ సంస్థ పారిశుద్ధ్య పరిశ్రమల పనితీరును మెరుగుపరచడం, పర్యావరణాన్ని సంరక్షించడం లక్ష్యంగా పనిచేస్తోంది. అయితే ఈ నేపథ్యంలోనే గ్రేటర్ పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురైనట్లు సమాచారం అందినా అక్కడ అక్రమార్కుల భరతం పడుతున్నారు హైడ్రా అధికారులు. ఈ నేపథంల్యోనే.. బడంగ్‌పేట కార్పొరేషన్‌లో హైడ్రా కొరడా ఝుళిపించింది. అల్మాస్‌గూడ 5వ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో పార్కు స్థలాన్ని ఆక్రమించి, ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేసిన ఘటనపై హైడ్రా, పోలీసులు చర్యలు తీసుకున్నారు. కాలనీ వాసులు ఈ సమస్యను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి నివేదించారు. గతంలో ఈ ఘటనపై కమిషనర్, హైడ్రా, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వెంటనే చర్యలు తీసుకోవడం లేదని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న లక్ష్మారెడ్డి, హైడ్రా, మున్సిపల్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం తెల్లవారుజామున హైడ్రా, మీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టి, పార్కు స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను ధ్వంసం చేశారు. చిన్నారులు ఆడుకునేందుకు ఆటపరికరాలను తిరిగి ఏర్పాటు చేశారు. హైడ్రా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ, ఇతర పార్కు స్థలాల ఆక్రమణలపై కూడా ఫిర్యాదులు అందాయని, వాటిపై త్వరలోనే చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ఈ చర్యలతో బడంగ్‌పేటలో భూకబ్జాదారులకు గట్టి హెచ్చరిక వెళ్లిందని విశ్లేషకులు అంటున్నారు. కాగా ఫిర్యాదు చేసిన రెండు రోజుల్లోనే అధికారులు చర్యలు తీసుకొని, పార్కు స్థలాన్ని కాపాడినందుకు వెంకటేశ్వర కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు పాలభిషేకం చేశారు.

# వికలాంగుల పట్ల కేంద్రం నిర్లక్ష్యం



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్క వికలాంగుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మంత్రి సీతక్క విమర్శించారు. మంగళవారం హైదరాబాద్లోని రవీంద్రభారతిలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ, సహకార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర సర్కారు పింఛన్ను రూ. 300ల నుంచి రూ మూడు వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో 11ఏండ్లుగా బీజేపీ అధికారంలో ఉందనీ, అయినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులుగా పేరు మార్చి చేతులు దులుపుకున్నదని ఎద్దేవా చేశారు. వికలాంగుల పింఛన్ను పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని.. రాష్ట్రం నుంచి ఉన్న కేంద్ర మంత్రులకు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే పింఛన్ను పెంచుతామనీ, వికలాంగులను ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. ఇప్పటికే జాబ్ పోర్టల్ కూడా ప్రారంభించామనీ, రాబోయే నాలుగేండ్లలో వికలాంగుల సంక్షేమంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని చెప్పారు. మ్యారేజీ ఇన్సెంటీవ్లకు రూ.10కోట్లు, మొత్తం వికలాంగుల సంక్షేమానికి రూ. 87 కోట్లకు పైగా కేటాయించినట్టు తెలిపారు.

ఉద్యోగాల్లో నాలుగు శాతం, సంక్షేమంలో ఐదు శాతం రిజర్వేషన్ను అమలు చేస్తామని చెప్పారు. వికలాంగులు వైకల్యంతో బాధపడకుండా ఆత్మస్థైర్యంతో ప్రపంచాన్ని జయించిన వికలాంగులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ.. వికలాంగుల సంక్షేమ శాఖ, వికలాంగుల కార్పొరేషన్ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు.

మొదట వీరిని గుర్తించి పింఛన్ ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీనే అని తెలిపారు. ఉపాధి హామీ చట్టం తెచ్చి వికలాంగులకు 100 రోజులు పని కల్పించిందన్నారు. వికలాంగులు హక్కుల చట్టం - 2016ను ఏకసభ్య కమిషన్-2011 ద్వారా రూపొందించిందని గుర్తు చేశారు. వికలాంగులకు విద్యలో, ఇండ్లలో రిజర్వేషన్లు ఇచ్చిందన్నారు.రాబోయే కాలంలో వికలాంగుల్లో 40శాతం వైకల్యం కలిగిన వారికి ఉచితంగా సహాయ ఉపకరణాలు అందిస్తామన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నెలకొన్న సమస్యలు, వికలాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో అద్భుత విజయాలు సాధించి, రాష్ట్రస్థాయి అవార్డ్స్ పొందిన 21 మంది వికలాంగులను మంత్రితో కలిసి చైర్మెన్ అవార్డులు, ప్రైజ్మనీ అందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శైలజ, జీఎం ప్రభంజన్ రావ్ వికలాంగులు పాల్గొన్నారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక



# పారిశ్రామిక అనుమతుల్లో ద్వంద్వ వైఖరి



**శాసనసభ / హైదరాబాద్, డిసెంబర్ 3 :** రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడంలో అధికారులు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారు. బడా పారిశ్రామికవేత్తకు ఎర్ర తివాచీ పరుస్తూ, చిన్నతరహా పారిశ్రామికవేత్తలను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ముఖ్యంగా సొంత జాగాల్లో చిన్నతరహా యూనిట్ల ఏర్పాటుకు సైతం అనుమతులు ఇవ్వడంలేదు. సీఎం కార్యాలయం నుంచి అనుమతి రావాలంటూ జాప్యం చేస్తున్నారు. దీంతో అనేక మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సీఎం వద్దకు వెళ్లలేక, అనుమతులు లభించక నానా అవస్థలు పడుతున్నారు. పారిశ్రామిక అనుమతుల మంజూరుకు సీఎం ఆఫీసుతో సంబంధం ఏమిటో అంతుబట్టడం లేదని, తమది ప్రజాప్రభుత్వం అని చెప్పుకుంటున్న పాలకులు ఇలా వ్యవహరించడం ఏమిటని మండిపడుతున్నారు. టీజీఐఐసీ వద్ద భూము లు కొనుగోలు చేసి పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేవారికి టీఎస్-ఐపాస్ ద్వారా ఆన్‌లైన్‌లో అన్నిరకాల అనుమతులు మంజూరవుతాయి. కానీ, సొంత జాగాలో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేవారు రెవెన్యూ, హెచ్‌ఎండీఏ, కాలు ష్య నియంత్రణ మండలి, నీటిపారుదల శాఖ, ఆర్‌అండ్‌బీ, అటవీశాఖ విభాగాల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అనంతరం పరిశ్రమల శాఖకు దరఖాస్తు చేసుకుంటే అన్ని ధృవపత్రాలను పరిశీలించి తుది అనుమతులు జారీచేస్తారు. కానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పరిస్థితి పూర్తిగా మారిపోయింది.సీఎంవో నుంచి గ్రీన్‌సిగ్నల్ వస్తేనే..ప్రస్తుతం టీజీఐఐసీ ద్వారా జరిగే భూకేటాయింపులను ఒకరిద్దరు అధికారులతోపాటు కొందరు బయటి వ్యక్తులు నియంత్రిస్తున్నా రు. మరోవైపు సొంత జాగాల్లో పరిశ్రమలు పెట్టుకునేవారి దరఖాస్తులు హెచ్‌ఎండీఏ వద్ద ఆగిపోతున్నాయి. కనీసం ఆ దరఖాస్తుల పురోగతి ఏమిటో, అవి ఎక్కడ చిక్కుకున్నాయో తెలుసుకునేందుకు కూడా వీల్లేకుండా పోయింది. దీనిపై అధికారులను ప్రశ్నిస్తే.. అన్నీ ఫైళ్లను సీఎం కార్యాలయానికి పంపామని,గ్రీన్‌సిగ్నల్ వస్తేనే అనుమతులు జారీచేస్తామని సెలవిస్తున్నారు.ఈ నేపథ్యంలో పలువురు దరఖాస్తుదారులు సచివాలయంలో సీఎం కార్యాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించినా సెక్యూరిటీ సిబ్బంది అనుమతించడంలేదు.

# మహిళా కానిస్టేబుల్ హత్య కేసులో తమ్ముడి రిమాండ్



**శాసనసభ / ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 3 :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్‌లో సోమవారం ఉద యం మహిళా కానిస్టేబుల్ నాగమణిని హత్య చేసిన ఆమె సోదరుడు పరమేశ్‌ను మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ తెలిపారు.భూ సమస్యలతోపాటు కులాంతర వివాహం చేసుకున్నందుకే అక్కను కడతేర్చినట్లు పోలీసుల విచారణలో తేలింది.

# సుప్రీం కోర్టు, న్యాయమూర్తులకు ధన్యవాదాలు

చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు.ఈ సందర్భంగా సుప్రీం కోర్టు,హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు.''చండీగఢ్‌కు వస్తే..నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది.ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది.ఆమె సత్యం,న్యాయాన్ని నిలబెట్టారు.ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను.ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నాను.

**సీఎంగా ఫడణవీస్.. ఏక్‌నాథ్ శిందేకు డిప్యూటీ..!**

దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ ప్రక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హెూమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది'' అని పేర్కొన్నారు.ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

# ''బిల్డ్ నౌ' - భవనాలు, లే అవుట్ల అనుమతుల కోసం కొత్త పోర్టల్'

రాష్ట్రంలో భవనాలు, లేఅవుట్ల ఆమోదం కోసం నూతన ఏకీకృత ఆన్ లైన్ వ్యవస్థ రూపొందించినట్లు మంత్రి దుద్దిళ్ల తెలిపారు. లేఅవుట్లు,హైరైజ్ భవనాల డ్రాయింగ్ స్క్రుటినీలో జాప్యం తగ్గించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత అప్లికేషన్ లో దరఖాస్తు సమర్పణ, స్టేటస్ ట్రాకింగ్, ఫీజు చెల్లింపు కోసం అనేక ప్లాట్ ఫారమ్‌లను నేవిగేట్ చేయాల్సి వస్తోందని.. దానివల్ల గందరగోళం, జాప్యం జరుగుతోందని శ్రీధర్ బాబు చెప్పారు.వీటన్నింటికి పరిష్కారం చూపుతూ భవన నిర్మాణాలు, లేఅవుట్ అనమతులు, ఆక్యుపెన్సీ, టీడీఆర్ సర్టిఫికెట్లతో పాటు అనధికార నిర్మాణాలకు నోటీసులు జారీ వంటి సేవలు ఒకే చోట ఉండేలా నూతన అప్లికేషన్ సిద్ధం చేసినట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కొత్త విధానంలో దేశంలోనే అత్యంత వేగంగా.. డ్రాయింగ్, హై రైజ్ భవనాల స్క్రూటినీ కొన్ని నిమిషాల్లోనే పూర్తవుతుందని చెప్పారు. భవన నిర్మాణాలు, లేఅవుట్లకు సంబంధించిన జీవోలు, సందేహాలు నివృత్తి చేసేందుకు ఏఐ ఆధారిత చాట్ సదుపాయం కూడా ఉంటుందన్నారు.అగ్మెంటెడ్ రియాలిటీ తో కూడిన 3D విజువలైజేషన్ సౌకర్యం కూడా కొత్త అప్లికేషన్ లో ఉంటుందని తెలిపారు. భవన నిర్మాణ నమూనాలను 3Dలో పరిశీలించవచ్చు ప్రణాళికను తనిఖీ చేసి ప్రతి వివరాలను దృశ్యరూపకంగా ధృవీకరించుకోవచ్చునని మంత్రి చెప్పారు. అప్లికేషన్లన్ లో పత్రాలన్నీ బ్లాక్‌చెయిన్ వో భద్రంగా ఉంటాయని తెలిపారు. నాన్ హై రైజ్ భవన నిర్మాణ ప్లాన్ ఆమోదించే సమయం 21 రోజుల నుండి 15 రోజులకు.. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ సమయం 15 రోజుల నుండి 10 రోజులకు తగ్గుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.అధికారులు సైట్ నుండి నేరుగా ఫోటోలు, సెట్‌బ్యాక్, రోడ్డు వెడల్పు వంటి రియల్-టైమ్ డేటాను అప్‌లోడ్ చేయడానికి వీలుంటుందన్నారు. ఏఐ డేటా కో-పైలట్ రియల్ టైమ్ లో సిస్టమ్ పనితీరుపై వివరణాత్మక నివేదికలను అందిస్తుందన్నారు. కొత్త విధానంపై వివిధ వర్గాలకు శిక్షణ ఇచ్చి ఫిబ్రవరి 1 నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, డీటీసీపీ పరిధిలో ఏడాదిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి వివరించారు.

# నేడు సురేఖపై కేటీఆర్ పరువు నష్టం కేసు విచారణ

## వివరణ ఇవ్వాలని సురేఖకు కోర్టు నోటీసులు



**శాసనసభ / హైదరాబాద్, డిసెంబర్ 3 :** మంత్రి కొండా సురేఖపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం క్రిమినల్ కేసు విచారణను బుధవారం ప్రజాప్రతినిధుల కోర్టు స్వీకరించనుంది. ఇప్పటికే ఈ కేసులో ఫిర్యాదుదారుడు కేటీఆర్‌తోపాటు సాక్షులుగా ఉన్న తుల ఉమ, బాల్కసుమన్, దాసోజు శ్రవణ్, సత్యవతి రాథోడ్‌ల వాంగ్మూలాలను కోర్టు నమోదు చేసింది. కేటీఆర్ చేసిన ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు కొండా సురేఖకు కోర్టు అవకాశం కల్పించిం ది. వ్యక్తిగతంగా హాజరుకావాలని కో ర్టు ఆదేశించినప్పటికీ ఆమె తరపున న్యాయవాది హాజరై కౌంటర్ దాఖలు చేయనున్నారు. అనంతరం కేసు న మోదు కోసం కోర్టు తీర్పును రిజర్వు చేయనుంది. ఇటీవల సినీనటుడు నా గార్జున దాఖలు చేసిన పరువు నష్టం క్రిమినల్ కేసును కోర్టు నమోదు చేసుకున్నట్టు మేజిస్ట్రేట్ శ్రీదేవి సంచలన తీర్పు వెల్లడించిన విషయం తెలిసిం దే. కేటీఆర్ దాఖలు చేసిన కేసును కూడా కోర్టు స్వీకరించి ఆమెపై 356 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసే అవకాశం అధికంగా ఉందని సీనియ ర్ న్యాయవాదులు, విశ్లేషకులు అంటున్నారు.

# మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ పోలీసులు

## ఎందుకు పాల్గొన్నారు.. సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన సీపీఐ



**శాసనసభ / హైదరాబాద్, డిసెంబర్ 3 :** ములుగు జిల్లా చల్పాక సమీపంలో మావోయిస్టులపై జరిగింది ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటరేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.ఆ ఎన్‌కౌంటర్‌పై ప్రభుత్వం వెంటనే జుడీషియల్ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ప్రశ్నించే వాళ్లకు బతికే స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు.2026 నాటికి మావోయిస్టులను తుడిచిపెడతామని కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించడంలోని అర్థం ఏమిటని? కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రశ్నించే వారికి స్వేచ్ఛ లేదా? వారిని బతకనివ్వరా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మావోయిస్టులు పరిమిత సంఖ్యలోనే ఉండవచ్చని, కానీ వారితో పాటు కమ్యూనిస్టులందరి భావజాలం ప్రశ్నించడమేనని, ప్రశ్నించే వారందరినీ చంపేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్‌కౌంటర్లు తెలంగాణ ప్రభుత్వానికి తెలిసి జరుగుతున్నాయా? తెలియక జరుగుతున్నాయా? అని ప్రశ్నించారు.ఛత్తీస్‌గఢ్ -తెలంగాణ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ పోలీసులు ఎందుకు పాల్గొన్నారని కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తెలియకుండా జరిగితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని జరుగుతున్న పరిణామాలపై సమీక్షించాలని సాంబశివరావు సూచించారు. దేశంలో మానవ హక్కుల పరిరక్షణలో అత్యున్నత న్యాయవ్యవస్థ భాగస్వామ్యం కావాలని, పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగిన సంఘటనలను న్యాయవ్యవస్థ సుమోటోను బాధ్యతగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. న్యాయవ్యవస్థ పట్టించుకోనట్లయితే దేశంలో మానవ హక్కులకు స్థానం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి..

## సింగరేణి సీఎండీ కీలక ఆదేశాలు



**శాసనసభ / హైదరాబాద్, డిసెంబర్ 3 :** పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సింగరేణితో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు.బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తిపై అన్ని ఏరియాల జీఎంలతో సీఎండీ మంగళవారం సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 120 రోజుల్లో ప్రతి నిమిషం విలువైనదని.. ఉత్పత్తి లక్ష్య సాధనకు అన్ని ఏరియాలు సమష్టిగా కృషి చేయాలని సీఎండీ సూచించారు.గనులలో ప్రతి నిమిషం బొగ్గు ఉత్పత్తికి కీలకమైనదని సీఎండీ బలరామ్ అన్నారు. ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా ప్రతి గని మేనేజర్, ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఉదయం 7 గంటల వరకు అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ విధిగా 8 గంటల పాటు పనిచేసేలా చూడాలని, క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కంపెనీ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని, కనీసం 18 గంటలు వినియోగించేలా చూడాలన్నారు. అదే సమయంలో ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం ద్వారా సింగరేణి వినియోగదారులను కాపాడుకోగలమని, పోటీ మార్కెట్‌లో నిలదొక్కుకోగలమని సీఎండీ బలరామ్ తెలిపారు. స్వీయ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. నూతన ప్రాజెక్టులైన కొత్తగూడెంలోని వీకే ఓసీ, ఇల్లందులోని రోంపేడు ఓసీలో వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. అదే సమయంలో ఒడిశా నైనీ బ్లాక్‌లో చెట్ల గణన కొంత పూర్తయిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తితో ముడిపడిన ఇతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# బ్యాంకింగ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం..

అలాగే, బ్యాంకుల్లో డైరెక్టర్‌షిప్ హెూదా కోసం ఉండాల్సిన కనీస వాటా పరిమితిని సైతం పెంచేందుకు ఈ బిల్లులో ప్రతిపాదించారు. ఈ మొత్తం ప్రస్తుతం రూ.5 లక్షలుగా ఉంది. ఇప్పుడున్న పరిమితి దాదాపు ఆరు దశాబ్దాల కింద నిర్దేశించారు. దాన్ని రూ.2 కోట్లకు పెంచారు. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ఇకపై డిపాజిటర్లు నలుగురి నామినీలను ఒకేసారి లేదా ఒకటి తర్వాత ఒకటి ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. లాకర్ సదుపాయం ఎంచుకున్న వారు మాత్రం ఒకరు తర్వాత ఒకరుగా నామినీలను ఎంచుకోవచ్చని చెప్పారు.2014 నుంచి ఓ వైపు ప్రభుత్వం, మరోవైపు ఆర్‌బీఐ బ్యాంకుల స్థిరత్వానికి కృషి చేస్తూ వస్తున్నాయని నిర్మలా సీతారామన్ చెప్పారు. బ్యాంకులు సురక్షితంగా, స్థిరంగా, ఆరోగ్యకరంగా ఉంచాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తలసాని శ్రీనివాస్ యాదవ్..

రేవంత్ నివాసానికి వచ్చిన తలసాని తన సోదరుడి కుమార్తె వివాహానికి రావాలని శుభలేఖ ఇచ్చారు.అనంతరం సీఎం షేక్ హ్యాండ్ తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా తన మనవరాలి పెళ్లికి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. అయితే కొన్ని రోజుల క్రితం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. గ్రేటర్ హైదరాబాద్ చెందిన కొంత మంది బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ తో టచ్ లోకి వచ్చారని చెప్పారు.దీంతో బీఆర్‌ఎస్ వర్గాల్లో ఆందోళన వ్యక్తం అయింది. ప్రస్తుతం అయితే ఎలాంటి చేరికలు జరగలేదు. కానీ చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలోకు హైకోర్టులో అనుకూలంగా తీర్పు రావడంతో ఫిరాయింపులు ఊపందుకునే అవకాశం ఉంది. ఫిరాయింపులపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. స్పీకర్ రీజనబుల్ టైమ్ లో ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సూచించింది.

( మొదటి పేజీ తరువాయి )

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ డేట్ వచ్చేసింది - సీఎం చేతుల మీదుగా ఆరోజే శ్రీకారం

ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌ను టోక్యో, న్యూయార్క్ నగరాలతో పోటీ పడేలా చేస్తాం: రేవంత్ రెడ్డి

ప్రజాపాలన కోసం తెలంగాణ ప్రజలు ఏడాది క్రితం తీర్పునిచ్చారని, తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. మెట్రో రైలును హైదరాబాద్ తీసుకు వచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని వెల్లడించారు. రూ.35 వేల కోట్లతో 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌ను నిర్మించబోతున్నామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అబద్ధాలతో పదేళ్లు గడిపేశారని ఆరోపించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ జాం తదితర సమస్యలతో నివసించడానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. అందుకే హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రియల్ ఎస్టేట్ వ్యాపారం 29 శాతం పెరిగిందన్నారు. హైడ్రా కేవలం అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చుతోందని స్పష్టం చేశారు. మూసీ పునరుజ్జీవం ముందుకు వెళ్లకుండా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణకు, హైదరాబాద్‌కు నిధులు తీసుకురావాలని సవాల్ చేశారు.మెట్రోకు రూ.35 వేల కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు ఖర్చవుతాయని, కేంద్రం నుంచి కిషన్ రెడ్డి ఎంత మేరకు నిధులు తీసుకువస్తారో చెప్పాలన్నారు. ప్రధాని మోదీ గుజరాత్‌కు నిధులు తీసుకెళుతుంటే కిషన్ రెడ్డి చూస్తూ ఉన్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందని బీఆర్‌ఎస్ ఆందోళన చెందుతోందని విమర్శించారు.

## అత్యవసరమైతే నా నెంబర్‌కు ఫోన్ చేయండి: విద్యార్థుల కోసం ఫోన్ నెంబర్ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి

అందంగా, యవ్వనంగా కనపడాలంటే ఫిష్ ఆయిల్ ట్రై చేయాల్సిందేచదువుల పేరుతో మానసిక ఒత్తిడి కలిగించేందుకు కారణమవుతున్న విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదిరోజుల వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం తన మనసును ముద్రించినట్లు మంత్రి భావోద్వేగంతో పేర్కొన్నారు.ఎలాంటి సమస్య ఉన్నా తనను నేరుగా సంప్రదించాలని విద్యార్థులకు సూచిస్తూ, తన వ్యక్తిగత ఫోన్ నంబర్ , ఈమెయిల్ ఐడీ అందజేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు 86880-07954 నంబరుకు కాల్ చేయమని లేదా minister.randbc@gmail.com కు ఈమెయిల్ చేయమని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.

# లక్ష తప్పుడు కేసులు పెట్టించినా.. ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటా: హరీశ్‌రావు

ప్రజల పక్షాన నీమీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావు'' అని ధ్వజమెత్తారు.రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేశావని అన్నందుకు యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారని ఆరోపించారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో తన మీద సంబంధం లేని కేసు పెట్టారన్నారు.పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే... మానకొండూరులో అక్రమ కేసు పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఈరోజు పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని ముఖ్యమంత్రిపై నిప్పులు చెరిగారు.''నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా... నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను... ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంతవరకు ఆగను'' అని రాసుకొచ్చారు.

# హైడ్రాకు భారీగా నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

వాహనాలను కొనుగోలు చేసేందుకు హైడ్రాకు తెలంగాణ ప్రభుత్వం నిధులు ఇచ్చింది. ఈ మేరకు హైడ్రాకు రూ.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను విడుదల చేస్తూ తెలంగాణ పురపాలక శాఖ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. కార్యాలయ నిర్వహణ, వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది.

**అల్మాస్‌గూడలో హైడ్రా కూల్చివేతలు**

హైదరాబాద్‌లోని మహేశ్వరం నియోజకవర్గంలో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పోరేషన్‌లోని అల్మాస్‌గూడ గ్రామంలో శ్రీవెంకటేశ్వర కాలనీలోని పార్క్ స్థలంలో ఏర్పాటు చేసిన రెడిమేడ్ కంటైనర్‌ను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా ఇన్స్‌పెక్టర్ తిరుమలేశ్ ఆధ్వర్యంలో జేసీబీతో తొలగించారు.

# ఇండియా కూటమి చీఫ్‌గా మమతా బెనర్జీ.. ''గుడ్ జోక్'' అంటూ కాంగ్రెస్ ఎద్దేవా..

''మమతా బెనర్జీకి మోడీని ఎదుర్కోవడంలో మంచి రికార్డు ఉంది. నరేంద్రమోడీకి ప్రతీసారి పశ్చిమ బెంగాల్‌లో ఓటమి ఎదురైంది. ఇటీవల ఉప ఎన్నికల్లో మొత్తం 5 స్థానాలను టీఎంసీ గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌కి మోడీ వచ్చిన ప్రతీసారి మమతా బెనర్జీ ఓట్లు పెరుగుతూనే ఉన్నాయి. ఆమె చాలా సీనియర్ నాయకురాలు, తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పగలరు'' అని ఆజార్ అన్నారు.అయితే, కీర్తి ఆజాద్ వ్యాఖ్యల్ని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభ ఎంపీ మాణిక్కం ఠాగూర్ మంగళవారం తిరస్కరించారు. ''గుడ్ జోక్'' అంటూ ఎద్దేవా చేశారు. ఇటీవల ఇండియా కూటమిలో చీలికలు కనిపిస్తున్నాయి. మంగళవారం గౌతమ్ అదానీ లంచం కేసులో తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ఎంపీలు కాంగ్రెస్ చేపట్టిన నిరసనలకు హాజరుకాలేదు. కాంగ్రెస్, ఆప్, ఆర్జేడీ, శివసేన(యూబీటీ), వామపక్షాలు ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నిరసన చేపట్టాయి. ఈ నిరసనలకు టీఎంసీ, ఎస్పీ ఎంపీలు దూరంగా ఉన్నారు.

## ముంబై నటి జత్వానీ కేసులో మరో ట్విస్ట్..! విచారణ రేపటికి వాయిదా..



**శాసనసభ / అమరావతి :** ముంబై నటి జత్వానీ కేసులో మరో ట్విస్ట్ వచ్చి చేరింది.. జత్వానీ కేసులో ఈ రోజు హైకోర్టులో విచారణ జరిగింది.. కేసులో బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు నిందితుడిగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత కుక్కల విద్యాసాగర్..అయితే, బాధితురాలు తరపున వాదనలు వినిపించారు పీపీ లక్ష్మీనారాయణ, న్యాయవాది నర్రా శ్రీనివాస్.. నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని.. బాధితురాలు జత్వానీ తరుపు న్యాయవాది నర్రా శ్రీనివాస్, పీపీ లక్ష్మీనారాయణ వాదించారు.. కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారులు పాత్ర ఉందనే విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.. బాధితురాలు, తల్లి, తండ్రిని పోలీసులు టార్చర్‌కి గురిచేశారని పేర్కొన్నారు.. మరోవైపు.. నిందితుడు కుక్కల విద్యాసాగర్ తరుపు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు కొనసాగించారు.. విద్యాసాగర్ 75 రోజులుగా జైలులో ఉన్నారని.. ఇప్పటికైనా బెయిల్ మంజూరు చేయాలని విద్యాసాగర్ తరుపు న్యాయవాది హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు.. అయితే, ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు.. తదుపరి విచారణ రేపటికి వాయిదా వేసింది..

## వీధి వ్యాపారులను తైబజార్ పన్ను నుంచి మినహాయించాలి



**శాసనసభ /హైదరాబాద్ :** రాష్ట్రంలోని పట్టణాల్లో గల చిరు వీది వ్యాపారులకు తైబజారు పన్ను నుంచి మినహాయించాల్సిన అవసరముందని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. జగిత్యాల మున్సిపాలిటీలో కొన్ని సంవత్సరాలు గా అమలు చేస్తున్న వీధి వ్యాపారుల తైబజార్ అంగడి చిట్టి వ్యవహా రాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా గల పట్టణాలకు వర్తింపజే స్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నానన్నారు. రాష్ట్ర ప్ర భుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక లేఖను పంపుతున్నానని వెల్లడించారు. ప్రభుత్వాల నుంచి ఆశించిన మే రకు నిధులు సమకూర్చుకోలేకపోవడంతో, స్థానికంగా వనరులు పొం దడానికి పట్టణాల్లో ఇంటి పన్ను, వాణిజ్య పన్నులతో పాటు చిరువ్యాపా రుల వద్ద నుంచి సైతం అంగడి పన్ను వసూలు చేస్తున్నారన్నారు. చిరు వీధి వ్యాపారులపై మున్సిపాలిటీ పన్ను విధానాన్ని జగిత్యాల పట్టణం లో 1996 సంవత్సరం నుంచి తైబజార్ అంగడి చిట్టి వసూలు రద్దు చే శామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిరు వ్యాపారుల తైబజార్, అంగడి చిట్టి పన్ను రద్దు ద్వారా జగిత్యాల మున్సిపాలిటీ ఆదర్శంగా ని లిచిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజాపాలన కార్యక్రమ ఇన్‌చార్జి ఏబీ శ్రీనివాస్, టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ మాజీ చై ర్‌పర్సన్ విజయలక్ష్మీ దేవేందర్, మోహన్ పాల్గొన్నారు.

## బంధువులకు మావోయిస్టు మృతదేహాలు అప్పగింత



**శాసనసభ /హైదరాబాద్ :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాకలో ఆదివారం జరిగిన ఎన్కౌంటర్లో మృతిచెందిన మావోయిస్టుల మృతదేహాలను మంగళవారం సాయంత్రం వారి బంధువులకు అప్పగించారు. సోమవారం ఏటూరునాగారం ప్రభుత్వ ఆస్పత్రిలో కాకతీయ మెడికల్ కళాశాల ఫోరెన్సిక్ నిపుణులు ఏడు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. వారిలో ఏసుగోలు మల్లయ్య మృతదేహాన్ని బంధువులకు ఇవ్వకుండా నిలిపివేశారు. అతని మృతిపై అనుమానం ఉందని మల్లయ్య భార్య మీనా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే మల్లయ్య మృతదేహాన్ని గురువారం వరకు ఆస్పత్రిలోనే భద్రపర్చాలని కోర్టు ఆదేశాలు జారీచేసింది.మిగిలిన ఆరు మావోయిస్టుల మృతదేహాలు ఛత్తీస్గఢ్కు చెందినవి కావడంతో వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. సోమవారం రాత్రి వరకు ఆస్పత్రికి వద్ద వేచి ఉన్నా కోర్టులో పిటిషన్ ఉండటంతో మంగళవారం వరకు మావోయిస్టు కుటుంబ సభ్యులు వేచిఉండకతప్పలేదు. ఎలాంటి అభ్యంతరాలు లేకుంటే మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని మంగళవారం కోర్టు ఆదేశాలు జారీ చేయగా భారీ బందోబస్తు మధ్య అప్పగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ములుగు డీఎస్పీ రవీందర్, ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, స్పెషల్ పార్టీ బందోబస్తు చేపట్టారు. మల్లయ్య అలియాస్ మధు మృతిపై అనుమానాలుండటంతో పిటిషన్ వేశామని, హైకోర్టు గురువారం వరకు ఇక్కడే భద్రత పర్చాలని ఆదేశాలు ఇచ్చినట్టు మధు భార్య మీనా తెలిపారు. గాంధీ ఆస్పత్రి ఫోరెన్సిక్ నిపుణులతో పోస్టుమార్టం చేయించాలని కోరామన్నారు. నిపుణులు అందుబాటులో లేకపోవడం, ఇతర కారణాల దృష్ట్యా గురువారం వరకు మృతదేహాన్ని తీసుకెళ్లడం లేదని తెలిపారు.

## ముంబైలో ఫ్లెక్సీల కలకలం..హుటాహుటిన ఏక్ నాథ్ షిండేతో దేవేంద్ర ఫడ్నవీస్ భేటీ



**శాసనసభ / న్యూఢిల్లీ :** మహారాష్ట్రలో రాజకీయ సంక్షోభం ఇంకా కొనసాగుతూనే ఉంది.ఎవ్వరూ ఊహించని విధంగా ఈసారి బీజేపీ, శివసేన (శిందే), ఎన్సీపీ (ఏపీ)ల మహాయుతి కూటమి 231 స్థానాల్లో విజయఢంకా మోగించింది.ఈ ఎన్నికల్లో బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది. బీజేపీ రాష్ట్రంలో 133 స్థానాల్లో విజయం సాధించింది. శివసేన (శిందే) 57 స్థానాలు,ఎన్సీపీ (ఎస్పీ) 41 స్థానాలను గెలుచుకున్నా యి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలై పది రోజులవుతోంది. అయినా సీఎం అభ్యర్థపై స్పష్టత రావడం లేదు.తన పాలన చూసే కూటమికి పట్టం కట్టారని సీఎం షిండే చెబుతున్నారు. దీంతో సీఎం అభ్యర్థి ఎవరు అవుతారనే ఉత్కంఠ నెలకొంది. సీఎంగా ఫడ్నవీస్ పేరు దాదాపు ఖరారైనట్లుగా తెలుస్తోంది. పేరును అధికారికంగా ప్రకటించనప్పటికీ... ఎల్లుండి ఆజాద్ మైదానంలో సీఎం ప్రమాణ స్వీకారం చేస్తారని మహాయుతి కూటమి ప్రకటించింది. ఎన్నికల ఫలితాల తర్వాత మహాయుతి కూటమికి చెందిన ముగ్గురు కీలక నేతలు ఢిల్లీ పెద్దలను కలిశారు. ఆ తర్వాత ముంబైలో మీడియా సమావేశం నిర్వహించారు. అయినప్పటికీ సీఎం ఎవరనేది తేల్చుకోలేకపోయారు.సరిగ్గా ఇటువం టి సమయంలోనే ముంబై విధుల్లో షిండే బొమ్మతో భారీ బ్యానర్లు, హోర్డింగ్ లు దర్శనమిచ్చాయి. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండేనే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలంటూ ఆ బ్యానర్లపై పేర్కొన్నారు. దీంతో వెంటనే అలెర్ట్ అయిన సీఎం రేసులో ఉన్న ఫడ్నవీస్ , ఏక్ నాథ్ షిండేతో భేటీ అయ్యారు.ఫలితాలు వచ్చిన తర్వాత వీరిద్దరు ఫడ్నవీస్, షిండే భేటీ కావడం ఇదే మొదటిసారి. ఇప్పటికే వీరు ఓ ఒప్పందానికి వచ్చినట్టు సమాచారం అందుతోంది. దీనిపై బుధవారం ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## పవన్ డిమాండ్ పై తేల్చేసిన చంద్రబాబు-కేబినెట్లోనే ఫుల్ క్లారిటీ..!



**శాసనసభ / అమరావతి :** ఇవాళ జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు ఓ కీలక సమస్యపై తన అభిప్రాయం చెప్పేశారు. ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లేవనెత్తిన ఈ డిమాండ్ పై చంద్రబాబు మంత్రులకు క్లారిటీ ఇచ్చేశారు.దీంతో ఇకపై అధికారులు పరుగులు పెట్టబోతున్నా రు. అయితే పవన్ డిమాండ్లపై చంద్రబాబు స్పందిస్తున్న తీరు మరోమారు రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. పవన్ కు చంద్రబాబు ఇస్తున్న ప్రయారిటీ దీంతో మరోసారి వెల్లడైంది. ఇంతకీ విషయానికొస్తే.. కాకినాడ పోర్టులో తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. అక్కడ రేషన్ బియ్యం అక్రమ రవాణాను గుర్తించారు. అంతటితో ఆగకుండా కాకినాడ పోర్టులో జరుగుతన్న అక్రమాలు, పోర్టు భద్రత వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల తీరుపైనా మండిపడ్డారు. చివరికి కాకినాడ పోర్టు విషయంలో సీబీఐతో లేదా సీఐడీతో దర్యాప్తు చేయించే అంశంపై కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు.అన్నట్లుగానే ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో పవన్ కళ్యాణ్ ఈ విషయాన్ని లేవనెత్తారు. కాకినాడ పోర్టు ద్వారా జరుగుతున్న వేల టన్నుల బియ్యం అక్రమ రవాణాపై తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబుతో చర్చించారు. దీంతో చంద్రబాబు కూడా ఈ వ్యవహారంపై ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కాకినాడ పోర్టులో జరుగుతున్న అరాచకాలపై సీఐడీతో విచారణ చేయిద్దామని పవన్ సహా మంత్రులకు తేల్చిచెప్పేశారు. అంతే కాదు ఏయే అంశాలపై సీఐడీతో దర్యాప్తు చేయిస్తారో కూడా చెప్పేశారు.కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు రవాణా అవుతున్న అక్రమ బియ్యం వ్యవహారంతో పాటు వైసీపీ హయాంలో ఈ పోర్టు యాజమాన్యం చేతులు మారడం, బెదిరింపులు, ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, బియ్యం అక్రమ రవాణా సాగిన తీరు.. ఇలా పలు అంశాలపై సీఐడీతో విచారణ చేయిద్దామని మంత్రులకు చంద్రబాబు తెలిపారు.

## రేపు సంభాల్‌కి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు.. ఇటీవల మసీదు సర్వేలో హింస..



**శాసనసభ / న్యూఢిల్లీ :** ఉత్తర్ ప్రదేశ్‌లో ఇటీవల హింస చెలరేగిన సంభాల్‌కి రేపు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు వెళ్లనున్నారు. బుధవారం కాంగ్రెస్ బృందంతో రాహుల్ గాంధీ ఆ ప్రాంతాన్ని సందర్శించనున్నారు.నవంబర్ 24న యూపీలోని సంభాల్‌లోని షాహీ జామా మసీదు సర్వే సమయంలో వేల సంఖ్యలో గుంపు అధికారులు, పోలీసులపై రాళ్ల దాడి చేసింది. ఈ ఘటన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు మరణించారు. 30 మంది వరకు పోలీసులు గాయపడ్డారు. స్థానికంగా ఉన్న ఇళ్లు, వాహనాలు ధ్వంసమయ్యాయి.ఈ హింసపై మొత్తం 07 ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి. 20కి పైగా వ్యక్తుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ హింసాత్మక ఘర్షణల్లో స్థానిక సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ జియా ఉర్ రెహ్మాన్‌తో పాటు ఆ ప్రాంత ఎమ్మెల్యే కుమారుడి ప్రమేయం ఉందని పోలీసులు అభియోగాలు మోపారు. అయితే, మంగళవారం తెల్లవారుజామున తమ పార్టీ బృందాన్ని సంభాల్ వెళ్లకుండా యూపీ పోలీసులు అడ్డుకున్నారని కాంగ్రెస్ నేత సచిన్ చౌదరి ఆరోపించారు. సంభాల్ హింసపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.మొఘలుల కాలం నాటి ఈ మసీదు ఒకప్పుడు హరిహర మందిరమని హిందూ పక్షం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై కోర్టు మసీదు సర్వేకి ఆదేశాలు ఇచ్చింది. సర్వేకి వెళ్లిన సమయంలోనే హింసాత్మక దాడులు జరిగాయి. బాబర్ కాలంలో నాటి ఈ మసీదుని ఆయన స్థానంలో హిందూ బేగ్ అనే వ్యక్తి నిర్మించినట్లు కొన్ని గ్రంథాలు చెబుతున్నాయి. మొఘలుల కాలం నాటి “బాబర్ నామా”బీ “ఐన్ ఈ అక్బరీ” గ్రంథాల్లో ఈ మసీదు ప్రస్తావన ఉంది. దీనిని హిందూ పక్షం కోర్టులో లేవనెత్తింది.

## క్యాష్ క్రెడిట్‌ను మాఫీ చేయించేందుకు కృషి



**శాసనసభ /హైదరాబాద్ :** చేనే త సహకార సంఘాల క్యాష్ క్రెడిట్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మాఫీ చేయించేందుకు కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో 'ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల' సందర్భంగా మంగళవారం చౌటుప్పల్ లో చేనేత కార్మికుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికులను అన్నిరకాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక ను సిద్ధం చేస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత రంగాన్ని, కార్మికులను గాలికొదిలి వేసిందని, ఓట్ల కోసమే కార్మికులను వాడుకుందన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం చేనేత సహకార సంఘాల కు ఎన్నికలను నిర్వహించలేదని, కార్మికులు తయారుచేసిన వస్త్రాలను కొనుగోలు చేయలేకపోయిందన్నారు. చేనేత కార్మికు ల కుటుంబాలు చాలా వరకు దయనీయస్థితిలో ఉన్నాయని, వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆర్డీవో శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, చేనేత జౌళి శాఖ ఆర్‌డీడీ పద్మ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, ఏడీ ఎండీ కామిల్, మునిసిప ల్ కమిషనర్ కె. నర్సింహారెడ్డి, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు కె.భిక్షపతి, గడ్డం జయశంకర్, బొళ్ల విఠల్, మిర్యాల గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ చిల్కూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చిక్క నర్సింహ, బడుగు మాణిక్యం, గోశిక రవి, తడక కోటేశ్వర్, గుర్రం నర్సింహ పాల్గొన్నారు. సంస్థాన్‌నారాయణపురం: రాచకొండలో గోదావరి జలాలతో రిజర్వాయర్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న కరువు దుస్థితిపై స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలో కరువు పరిస్థితులను రూపుమాపటానికి రాచకొండ ప్రాంతంలో రిజర్వాయర్ ఏర్పాటుచేస్తామన్నారు. ఇక్కడికి బస్వాపురం రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలు అందించి సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచులు కొన్‌రెడ్డి నర్సింహ, దోనూరి జైపాల్‌రెడ్డి, నోముల మాధవరెడ్డి, ఉప్పల కృష్ణ, మునగాల రమణారెడ్డి, రాచకొండ రమేష్, చిలివేరు అంజయ్య, గజం సత్యం పాల్గొన్నారు.

## రాజధాని అమరావతి నిర్మాణానికి భారీ విరాళం




**శాసనసభ / అమరావతి :** రాజధాని అమరావతి పునర్‌నిర్మాణం వైపు వడివడిగా అడుగులు వేస్తోంది ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం.. ఇదే సమయంలో.. అమరావతి నిర్మాణానికి విరాళాలు కూడా స్వీకరిస్తున్నారు..కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఇందుపల్లికి చెందిన కోగంటి ఇందిరాదేవి కుమార్తె పి విజయలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వానికి రూ. కోటి విరాళంగా అందించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన ఆమె.. ఈ మేరకు కోటి రూపాయల చెక్కును అందజేశారు.. ప్రస్తుతం హైదారాబాద్ ఫిల్మ్‌నగర్‌లో నివాసం ఉంటున్న విజయలక్ష్మి.. అమరావతి నిర్మాణంలో తాము సైతం భాగస్వాములం కావాలనే ఉద్దేశంతో కోటి రూపాయలు విరాళంగా ఇచ్చినట్టు పేర్కొన్నారు.. తమ తల్లి ఇందిరాదేవికి ఆత్మశాంతి కలిగేలా ఆవిడ కోరిక నెరవేర్చేందుకు హైదరాబాద్‌లో తమకున్న కొద్ది స్థలాన్ని అమ్మి.. అమరావతి నిర్మాణానికి విరాళంగా ఇస్తున్నట్టువిజయలక్ష్మి ఈ సందర్భంగా వెల్లడించారు.. ఇక, విజయలక్ష్మి త్యాగనిరతిని ఈ సందర్భంగా అభినందించారు సీఎం చంద్రబాబు నాయుడు.. రాజధాని నిర్మాణం కోసం ఇచ్చిన విరాళం చిరస్థాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు ఏపీ ముఖ్యమంత్రి..

## రేపు జగన్ అధ్యక్షతన వైసీపీ కీలక సమావేశం..



**శాసనసభ / అమరావతి :** మరో కీలక సమావేశం నిర్వహించేందుకు సిద్ధమయ్యారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. రేపు వైసీపీ రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది..తాడేపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో వైఎస్ జగన్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి పార్టీ అన్ని జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర రీజినల్ కో ఆర్డినేటర్లు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు హాజరుకానున్నారు.. పార్టీ బలోపేతం, పార్టీ నిర్మాణంపై దృష్టి సారించనున్నారు వైఎస్ జగన్.. పార్టీ పరంగా కమిటీల ఏర్పాటు, వాటి భర్తీపై చర్చించనున్నారు.. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన చేయటానికి కార్యాచరణ సిద్ధం చేయనున్నారట వైఎస్ జగన్.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు కలుగుతున్న అనేక ఇబ్బందులపైనా చర్చించనున్నారు.ఇక, భారీగా కరెంటు ఛార్జీలు పెంచి కూటమి ప్రభుత్వం ప్రజల నడ్డివిరుస్తోందని విమర్శిస్తోంది వైసీపీ.. దీనిపైనా ఎలాంటి ఆందోళనలు నిర్వహించాలన్న దానిపై ఈ సమావేశంలో చర్చించనున్నారు వైసీపీ అధినేత వైఎస్ జగన్.. ధాన్యం సేకరణ, రైతులకు మద్దతు ధర ఇవ్వకపోవడం, మిల్లర్లు %-% దళారులు కలిసి రైతులను దోచుకుంటున్న అంశాలపై.. పోరాటాలపైనా సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందంటున్నారు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక రాష్ట్రంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులపైనా ఈ భేటీలో చర్చ జరుగుతుందంటున్నారు.. అనారోగ్యం పాలైన ఆరోగ్యశ్రీ అంశంపై ఇదే సమావేశంలో చర్చించనున్నారు.. పేదలకు అత్యంత నష్టం చేకూరుస్తున్న ప్రభుత్వ విధానాలను ఎండగట్టడంపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఆమేరకు దిశానిర్దేశం చేయనున్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..

## ఆర్టిజన్లకు ప్రమోషన్లు ఇవ్వండి



**శాసనసభ / హైదరాబాద్:** విద్యుత్శాఖ మంత్రికి ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జీ సంజీవరెడ్డి డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు.మంగళవారంనాడాయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం (327) తరఫున మంత్రిని కలిసారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై చర్చించారు. ట్రాన్స్కోలో పనిచేస్తున్న సీబీడీ గ్యాంగ్ ఉద్యోగులకు హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరే విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 2004 పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. వీటిపై త్వరలో ఆదేశాలు ఇస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఇతర సమస్యల్ని ఆయా సంస్థల సీఎమ్డీలతో మాట్లాడి పరిష్కరించుకోవాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో 327 యూనియన్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ప్రభాకర్, సెక్రటరీ జనరల్ ఈ శ్రీధర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజీవరెడ్డిని మంత్రి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు.

TELANGANA SHASANA SABHA
TELTEL/2016/68867
తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక


# ఇబ్రహీంపట్నంలో కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 3 :** మలిదశ తెలంగాణకు తొలి విద్యార్థి అమరుడు తన అమరత్వంతో యావత్ తెలంగాణలో రాష్ట్ర సాధనకై ముందడుగు వేసిన విద్యార్థి కాసోజు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు ఇబ్రహీంపట్నం లోఅమరవీరుల స్తూపం వద్ద శ్రీకాంతచారి చిత్రపటానికి పూల వేసి నివాళులు అర్పించడం జరిగింది. సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ శ్రీకాంత చారి ఆత్మ బలిదానం తో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశాడని,అతని త్యాగం వృధా కాలేదని,శ్రీకాంత చారిని తెలంగాణ సమాజం ఎన్నిటికి మరువదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్ రావు, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కొని రాజు, ప్రచార కార్యదర్శి చింతకింది వీరేష్,సోప్పరి కరుణాకర్,కర్నె అరవింద్, కనుగుల మహేష్,గరిగే శేఖర్,యుగేందర్, కొండ్రు రవి, మంద కిరణ్, యాచారం సురేష్,బొడ్రామోని శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు

- కేటీఆర్,హరీష్ రావు, కవితల పై మండి పడ్డ రాజ్ గోపాల్ రెడ్డి
- పది సంవత్సరాలు మీకు అధికారం ఇస్తే ప్రజలకు ఏం చేసారు.
- ఒక్క సంవత్సరానికి ఎందుకు ఇంతా రాద్దాంతం చేస్తున్నారు.
- పేదలకు మంచి చేస్తుంటే ,ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే కేటీఆర్, హరీష్,కవిత జీర్ణించుకుంటలేరు.
- 10 సంవత్సరాలలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నాం.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం.

- ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తాం.
- చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది.
- నా రాజకీయ రంగ ప్రవేశమే చేనేత కార్మికుల సమస్యలతో ప్రారంభమైంది.
- ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి నేతన్నలకు 350 కోట్ల రుణమాఫీ చేయించాను.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నేతన్న లకు రుణమాఫీ చేయిస్తా.
- త్రిఫ్ట్ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తాం, సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తాం.
- ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో రాజ్ గోపాల్ రెడ్డి







**చండూర్ డిసెంబర్ 3 (శాసనసభ న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చేనేత సమస్యలపై పోరాటం తోటే నా రాజకీయ రంగ ప్రవేశం జరిగిందని,చేనేత అన్నలకు నాకు అవినాభావ సంబంధం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అణగారిన వర్గాలు, పేదలు, నిరుద్యోగులు, రైతులు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొని కులాలకు, మతాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమాన్ని చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని, తెలంగాణ ఒక పార్టీదో, ఒక కుటుంబంతో కాదని, ప్రజా ఉద్యమం ద్వార తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నామని గుర్తు చేసారు.గత పది సంవత్సరాల కాలంలో చేనేత కార్మికులకు న్యాయం జరగలేదన్నా రు. గత ప్రభుత్వాలు చేనేత కార్మికుల్ని చేనేత రంగాన్ని కేవలం ఓట్ల కోసం వాడుకున్నారే తప్పా నిజమైన ప్రేమ చూపించలేదన్నారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు వారితో నేపించి చేతులు దులుపుకొందని,పదేళ్ల పాటు చేనేతక సంఘాలకు ఎన్నికలు కూడా నిర్వహించకుండా సంఘాలను నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం అన్ని రంగాలను అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని, వాటి నుండి కోలుకోవడానికే ప్రభుత్వానికి సమయం పడుతుందని,గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే , కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులకు మిత్తి కడుతూ పథకాలను కొనసాగిస్తుందన్నారు.

# అర్బన్ డే కార్యక్రమంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి






**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 3 :** ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మంగళవారం నాడు ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళపల్లి చౌరస్తా నుండి పాదయాత్రగా బయలుదేరి మంగళపల్లిలో పరిశుభ్రత పై అవగాహన కల్పించి ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నా రు.అనంతరం నిర్వహించిన వార్డు మీటింగ్ లొ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ 21 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. రంగారెడ్డి జిల్లాలో సుమారుగా 18 వేల రుణాలు మాఫీ కాలేదు, అందులో నిన్నటి వరకు 12000 వేల రుణాలు మాఫీ అయ్యాయని మిగతా రుణాలు కూడా అతి త్వరలో సంపూర్ణ రుణమాఫీ అవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి ప్రజా అవసరాలకు అనుగుణంగా మండలాల వారిగా 213 అంబులెన్స్లను అందుబాటులో ఉంచారని అన్నారు.మన ప్రియతమ నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల వైద్యం కోసం ఆరోగ్యశ్రీ తీసుకువస్తే మన ప్రజా పాలనలో వైద్య ఖర్చులను ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచారన్నారని,మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్,500 రూపాయలకే సిలిండర్,త్వరలో ఇందిరమ్మ ఇళ్లను అదేవిధంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రజలందరూ కూడా వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.అదేవిధంగా అత్యవసరమైన వారికి ఎల్ ఓ సి అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్ కృష్ణంరాజు, స్థానిక నాయకులు కొప్పు జంగయ్య, కీలు కత్తి భాస్కర్ గౌడ్,చనమోని రమేష్ ముదిరాజ్,మరియు మంగళపల్లి గ్రామ ప్రజలు ,వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరుల పరిశుభ్రతకు ప్రజలు సహకరించండి:

## చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి






**తుర్కయంజాల్, శాసన సభ :** నీటి వనరుల పరిశభ్రతకు ప్రజలు సహకరించాలని, నీటి వనరులను కాపాడుకోవటం ప్రతి ఒక్కరి నైతిక భాద్యత అని చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి అన్నారు .ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా 3వ రోజు తుర్కయంజాల్ మున్సిపల్ లో విజయోత్సవ ర్యాలీని తుర్కయంజాల్ కూడలి నుండి మాసాబ్ చెరువు వరకు చైర్ పర్సన్ కౌన్సిలర్లు, అధికారులు, పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించటం తో పాటు వ్యర్థాలను నీటి వనరులలో వేయరాదన్నారు.చెరువుల పరిశుభ్రత కోసం తమ ప్రభుత్వం కట్టుబడుందన్నారు. అనంతరం తొర్రూర్ ఫంక్షన్ హాల్లో పారిశుధ్య సిబ్బందికి రక్షక పరికరలైన రేడియం ఆప్రాన్స్,బ్లౌస్లు, మాస్కులు, బూట్లు పంపిణీ చేశారు. పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుర కమీషనర్ కె.అమరెందర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, టిపిసిసి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాన్ సునీల్,కౌన్సిలర్లు మేతరిఅనురాధ దర్శన్ , గుండా భాగ్యమ్మ ధన్ రాజ్ , నారని కవిత శేఖర్ గౌడ్ , నక్క శివలింగం గౌడ్,ఆర్.ఒ. శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక పాలనలో గోసపడుతున్న ప్రజలు.

## - ఈనెల 5 నుంచి బైక్ ర్యాలీలు - నోముల దయానంద్ గౌడ్



**తుర్కయంజాల్, శాసన సభ :** ప్రజావ్యతిరేక పాలనలో గోసపడుతున్న ప్రజలకు బీజేపీ భరోసానిస్తుందని బీజేపీ ఇబ్రహీంపట్నం ఇంచార్జ్ రాష్ట్ర సీనియర్ నాయకులు నోముల దయానంద్ గౌడ్ అన్నారు.తుర్కయంజాల్లోని ఎస్ఎస్ఆర్ గార్డెన్స్లో మంగళవారం బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నోముల దయానంద్గౌడ్ హాజరై మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఏడాది పాలనలో రేవంత్ సర్కార్ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు,డిక్లరేషన్లన్నీ నీటిమూటలే అని అయన ఆరోపించారు.కాంగ్రెస్ వైఫల్యం, నెరవేరని హామీలు, మరచిపోయిన వాగ్దానాలపై ప్రజలను చైతన్యపరిచేందుకు అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ ప్రజాయాత్రలు నిర్వహిస్తుందన్నారు. ఈనెల 5నుంచి మూడురోజుల పాటు బైక్ ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ సాయకులు పోరెడ్డి అర్జున్రెడ్డి, పొట్టి రాములు,తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు తూళ్ల నర్సింహగౌడ్, వడ్డెపల్లి పాపయ్యగౌడ్, గోగిరెడ్డి లచ్చిరెడ్డి,గిరిజన మోర్చా రాష్ట్ర కోశాధికారి ధరావత్ శ్రీనివాస్నాయక్, మాజీ సర్పంచ్ సానేం అర్జున్ గౌడ్,అంజన్కుమార్గౌడ్,ఎన్.యాదగిరెడ్డి, అంజయ్య యాదవ్,గంట ప్రభాకర్రెడ్డి,రమాదేవి,శ్రీనివాస్రెడ్డి, ఎలిమినేటి నర్సింహారెడ్డి,నోముల కార్తీక్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**ప్రభుత్వ భూములు కాపాడండి**

**జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత**

**బైండ్ల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు నందిగామ వెంకటేష్**



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 03) :** మండల పరిధిలో గునుగల్ లో ప్రభుత్వ భూములను రక్షించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి బైండ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నందిగామ వెంకటేశ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సర్వే నెంబర్లు 557,558,613,584 ప్రభుత్వ ఇళ్ల స్థలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కబ్జా చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంచాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. 613లో రెండు కోట్ల విలువైన భూమిని కబ్జా గురైంది. రెవిన్యూ అధికారులు సర్వే చేయించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్ ని కోరారు. గతంలో తాసిల్దార్ కు, రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు.ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ భూములను ఎంతటి వారైనా కబ్జాకురైతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యాచారం మండలం రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుమర్తి శేఖర్, నాంపల్లి మల్లేష్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం

## - ప్రతి ఆవాసము నుండి మండల కేంద్రానికి మంజూరైన సీసీ రోడ్లు,బిటీ రోడ్లు : ఎమ్మెల్యే బాలు నాయక్.







**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 3 :** చింతపల్లి మండల పరిధిలోని గోడుకొండ్ల గ్రామంలో 10లక్షల వ్యయంతో మరియు కుర్మపల్లి గ్రామంలో 5లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధియే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి సీసీ రోడ్లు, బీటీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబల్ రోడ్లు మంజూరు చేసే విధంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలాలను ఉమ్మడి జిల్లా మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జానా రెడ్డి ,రఘువీర్ రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తులా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.అనంతరం గోడుకోండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి,వివిధ పోటీల్లో కనబరిచిన విద్యార్థులను బహుమతులను అందజేయడంతో పాటు జాతీయ సైన్స్ ఫియర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి తోళ్ళ అజయ్ కుమార్ ను అభినందించడం జరిగింది.అదేవిధంగా అజయ్ కుమార్ హర్యానాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫియర్ లో పాల్గొనడం కోసం కావలిసిన సహాయ సహకారాలు చింతపల్లి మండల ఎంపీపీ భవాని పవన్ 40,000 రూపాయల విలువ గల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ జడ్పీటీసీలు హరి నాయక్,నర్సింహా,అరుణ సురేష్ గౌడ్,మాజి ఎంపీపీలు రవి నాయక్, జిల్లా నాయకులు మాస భాస్కర్, అంగిరేకుల గోవర్ధన్,మాజి వైస్ ఎంపీపీ క్షత్రజ్ఞ రాజు, దేవాలయ కమిటీ చైర్మన్ ఉరే లక్ష్మన్,గోపాల్,ఎంపీటీసీలు ఉప్పు శ్రీశైలం, కాశరం శ్రీను,నర్సింహా , వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్, అంగిరేకుల జగదీష్, పిఎసిఎస్ మాల్ డైరెక్టర్ శ్రీను,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, కృష్ణయ్య, నాగయ్య,ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ మజ్జింపల్లి విద్యాధర్ చారి,పంచాయతి రాజ్ డి. ఈ జీవన్ సింగ్, ఎంపీడీఓ సుజాత,పంచాయతీ కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టిమల్ల విక్రమ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాల మహానాడు నాయకులు



**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 3 :** చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామానికి చెందిన చెట్టిమల్ల విక్రం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మరణించిన విషయం విధితమే. విక్రం తల్లి తండ్రులు. వెంకటమ్మ, వెంకటయ్య కుటుంబ సభ్యులను మంగళ వారం నాడు మండల నాయకులు పరామర్శించి, 5 వేల రూపాయల ఆర్థిక సాహయం అందజేసి, అనంతరం ప్రగాఢ సానుభూతి తెలిపారు. విక్రం చనిపోవడం చాలా బాధాకరమని, విక్రం మరణం పట్ల మాల మహానాడు నాయకులు కుంటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు చింతపల్లి మండలం కన్వీనర్, గాదరి జంగయ్య, రాష్ట కన్వీనర్ నల్ల వెల్లి సంజీవ, మండల కో కన్వినర్ గంటేల ఆంజనేయులు, సింగర్ కూన యాదయ్య,మండల కన్వీనర్ నల్లవెల్లి సైదులు, హైద్రాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ ఆరుట్ల శంకర్ ,నారిమల్ల యాదయ్య, నారిమళ్ల రమేష్. నా శ్రీను, నాగటీ వెంకటేష్, భూతం మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిధుల మంజూరుకై రోడ్డు డెవలప్మెంట్

## చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డికి వినతిపత్రం అందజేత

### - కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 3 :** ఇబ్రాహీంపట్నం మండలం తూలేకలన్(పెత్తుల్ల) గ్రామానికి సంబంధించిన వివిధ రోడ్ల అభివృద్ధికి పెత్తుల్ల- ధర్మన్న గూఢ, కప్పాడు - పెత్తుల్ల పెత్తుల్ల - గూన్గల్, పెత్తుల్ల - చాదర్పెల్లి రోడ్ల నిధుల మంజూరు గురించి రోడ్ డవలప్ మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డికి మంగళవారం నాడు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మల్ రెడ్డి రాంరెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నిధులు మంజూరు చేయిస్తానని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు శేషాంక్ రెడ్డి, దోమ సుదర్శన్ రెడ్డి, సామ తిరుమల్ రెడ్డి, అచ్చన శివ, కోడూరి మహేష్, జక్కుల బుగ్గయ్య, ఎర్నగి సాయి, బన్నీ, సిద్దు తదితరులు పోల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు శివకుమార్ కు వినతి పత్రం అందజేత

## ఆశ వర్కర్లపై వేధింపులు ఆపాలి

## సిఐటియు నాయకులు బ్రహ్మయ్య, చందు నాయక్



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 03) :** ఆశ వర్కర్లు సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, చందు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు శివకుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆశ వర్కర్ల అందరికీ లెప్లస్సి సర్వే చేయాలని, సర్వే గురించి ట్రైనింగ్ ప్రారంభించారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం పై ఆయన విమర్శించారు. ప్రతి నెల ఒకటవ తేదీన వేతనం చెల్లించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్తా బాయ్, స్వరూప, శోభన్, అలివేలు, అస్మితబేగం, లక్ష్మమ్మ ,బలమని, గిరిజ, ప్రమీల, శోభ ,రాణి ,మమత, జంగమ్మ, సువర్ణ, గౌన్స్య ,సైదమ్మ, యాదమ్మ ,నరసమ్మ, లలిత, గోవిందమ్మ, మాదరగొని రమాదేవి, కందుకూరి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు







**చండూర్ డిసెంబర్ 3 (శాసనసభ న్యూస్) :** చండూరు మున్సిపాలిటీ పరిధిలో తేది: 01.12.2024 నుండి 09.12.2024 వరకు జరిగే ప్రజాపాలనా విజయోత్సవలలో భాగంగా "అర్బన్ డే" సందర్భంగా మంగళవారం రోజు అనగా తేది: 03.12.2024 న ఉదయం: 8:30 గంటలకు జి వి పి ఉన్న స్థలములను గుర్తించి ఈ స్థలములను శుభ్రం చేసి మహిళా సంఘాల సభ్యులతో రంగోలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉదయం: 10:30 గంటలకు ఇందిరా గాంధీ విగ్రహం నుండి ఎస్ బి ఐ బ్యాంకు వరకు ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ కార్యాలయము నందు మహిళా సంఘ సభ్యులకు బ్యాంకు లింకేజి చెక్కులు పంపిణి చేయడం జరిగింది. అనంతరం స్థానిక పి ఆర్ గెస్ట్ హౌస్ నందు మున్సిపల్ సిబ్బందికి హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములలో చండూరు ఆర్ డి ఓ శ్రీదేవి, కౌన్సిలర్స్, కో- ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమీషనర్, చండూరు తహశిల్దార్ , చండూరు మండల ఎమ్ పి డి ఓ, పి హెచ్ సి వైద్య అధికారి, డిప్యూటీ తహశిల్దార్, మున్సిపల్ మేనేజర్, మెప్మా ఎ డి ఎమ్ సి, మహిళా సంఘ సభ్యులు, కార్యాలయ సిబ్బంది, ఆశా వర్క్స్, అంగన్వాడి టీచర్లు, జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ విద్యార్థులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# పడమటితాళ్ళ గ్రామం కు బి టి రోడ్ పనులు ప్రారంభం



**చండూర్ డిసెంబర్ 3 (శాసనసభ న్యూస్) :** చండూర్ మండలం పరిధిలోని ఆర్ & బి రోడ్ నుండి పడమటితాళ్ళ గ్రామము వరకు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజ గోపాల్ రెడ్డి సహకారం తో మంజూరైన బి టి రోడ్ పనులు మంగళవారం రోజు ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు శ్రీ కొరిమి ఓంకారము, జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, గంట సత్యం, మాజి సర్పంచ్ మేకల వెంకట్, మాజి ఉప సర్పంచ్ గంట తులశయ్య, గ్రామ శాఖ అద్యక్షుడు జిల్లా శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట నరసింహ, జిల్లా నరసింహ, సోము మల్లేష్, బుషిపాక శంకర్,జక్కర్తి రవి,గాలేంక గోపి,రామస్వామి, సోము నరసింహ, జిల్లా శ్రీరాములు, సింగం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# అమరుడు శ్రీకాంతాచారి కి గారికి 15వ వర్ధంతి ఘననివాళి

## అమరుడు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ప్రెస్ క్లబ్) ప్రెసిడెంట్ ఏరుకొండ రాము గారి ఆధ్వర్యంలో



**శాసనసభ న్యూస్ కొండమల్లేపల్లి డిసెంబర్ 3 :** మంగళవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మ బలిదానంతో ఊపిరిలూది ఉద్యమం ఎగిసిపడేలా చేసిన మహానీయుడు శ్రీకాంతాచారి కొండమల్లేపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్( ప్రెస్ క్లబ్) కార్యాలయంలో శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాసర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో సమైక్యాంధ్ర పాలకులు తెలంగాణ ఉద్యమాన్ని అణచాలనే కుట్రలో ఉన్నారు. అలాంటి సమయంలో ఉద్యమం నీరు కారొద్దు అనే ఉద్దేశంతో శ్రీకాంతాచారి పెట్రోల్ బాటిల్ తో పెట్రోల్ ఒంటిపై పోసుకొని నిప్పుఅంటించుకుని జై తెలంగాణ అనే నినాదాలు చేస్తూ ఉద్యమానికి ఊపిరి పోసి ప్రాణత్యాగం చేసి ఉద్యమం కొనసాగేలా చేసిన మహనీయుడని కొనియాడారు. ఇటువంటి మహానుభావుడి ఆత్మ బలిదానం వలన ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మంటిపల్లి యాదయ్య( న్యాయవాది), బంజారా సేవా సంఘం కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు రమావత్ లాలూ నాయక్, కార్యదర్శి సురేష్ నాయక్, తోటపల్లి కిరణ్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, మంగ్య నాయక్, బొడ్డుపల్లి బాలకృష్ణ, మేడిపల్లి జంగయ్య, అనిల్ యాదవ్, భాస్కర్, వస్కుల కృష్ణయ్య, కాట్ల కృష్ణ గౌడ్, కన్యకంటి జంగా చారి ,శ్రీధర్ చారి, పసునూరి నరేంద్ర చారి, నాగభూషణాచారి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలో ఉన్న జె బి పత్తి మిల్లులో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించిన- రైతులు



**చండూర్ డిసెంబర్ 3 (శాసనసభ న్యూస్) :** మంగళవారం రోజు మునుగోడు మండలం పరిధిలోని కొంపల్లి గ్రామంలో జె బి పత్తి మిల్లు ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ పత్తి మిల్లుకు వచ్చే పత్తిని తేమ, నాణ్యత పేరు తోటి కింటల్ నుండి మూడు క్వింటాళ్ల వరకు కట్ చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా సీసీఐ అధికారులు మిల్లు యాజమాన్యం, మధ్య దళారీలు కలిసి రైతులను మోసం చేస్తున్నారు. రైతుల వద్ద కట్ చేసిన పత్తిని రసీదులో వేయకుండా తరుగును తీసేసి వేస్తున్నారు. ఈ రోజు రైతులు మిల్లు యాజమాన్యాన్ని ప్రశ్నించడం జరిగింది. మొత్తం టోటల్ పత్తి వేసి అందులో కెళ్ళి తరుగు తీయాలి కానీ తరువు తీసేసి వేయడం ఏంటని ప్రశ్నించడం జరిగింది. రైతుల అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడంతో రైతులు మెరుపు ధర్నా చేయడం జరిగింది.వెంటనే మునుగోడు ఎస్సై, సిబ్బంది, వ్యవసాయ అధికారులు వచ్చి అక్కడ జరుగుతున్నటువంటి విషయాలను తెలుసుకొని మిల్లు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుండి ఇలాంటివి జరిగితే సహించేది లేదని చెప్పడం జరిగింది. కొన మెరుపు అధికారులు పోగానే వెంటనే మిల్లు యాజమాన్యం, సీసీఐ అధికారులు తమ పాత బుద్ధులు పోగొట్టుకోలేక రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దయచేసి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దగ్గరుండి రైతులకు న్యాయం చేయవలసిందిగా చేతులు జోడించి రైతులు వేడుకుంటున్నారు.

# కోడిగుడ్డుతో పాటు వీటిని అస్సలు తినొద్దు.. తిన్నారో..?



కోడిగుడ్డు పోషకపరంగా సమృద్ధిగా ఉండే ఆహారం. ఇది ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు వంటి అనేక శక్తివంతమైన పోషకాలను అందిస్తుంది. అయితే, కొన్నిపదార్థాలను కోడిగుడ్డు తిన్న వెంటనే తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హానికరం కావచ్చు.

ఇవి జీర్ణ సమస్యలు, విషపూరితం, లేదా శరీరానికి అనవసరమైన ప్రభావాలను కలిగించవచ్చు. కాబట్టి కోడిగుడ్డు తిన్న తర్వాత ఏ ఆహారాలు తీసుకోవద్దో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**1. పాల ఉత్పత్తులు :** కోడిగుడ్డు తిన్న తర్వాత వెంటనే పాలు లేదా పాల ఉత్పత్తులు (మరువండి కాఫీ, లస్సీ, మజ్జిగ) తినడం హానికరం. కోడిగుడ్డు - పాలు రెండూ ప్రోటీన్లలో అధికంగా ఉంటాయి. వీటిని ఒకేసారి తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పడుతుంది, ఇది అజీర్ణం, అసౌకర్యాన్ని కలిగించవచ్చు.

**2. చేపలు :** కోడిగుడ్డు తిన్న తర్వాత చేపలను తినడం పూర్తిగా నివారించాలి. కోడిగుడ్డు, చేపలు రెండూ ప్రోటీన్ సమృద్ధిగా ఉంటాయి, కానీ వీటి జీర్ణప్రక్రియలో తేడా ఉంటుంది. వీటిని కలిపి తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్, అలర్జీ, లేదా చర్మ సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**3. పండ్లు :** కోడిగుడ్డు తిన్న వెంటనే నిమ్మకాయ, నారింజ వంటి అమ్లపు పండ్లు తినడం వల్ల జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. గుడ్లలోని ప్రోటీన్, పండ్లలోని యాసిడ్ పరస్పరం ప్రతికూలంగా పనిచేయవచ్చు, ఫలితంగా అసిడిటీ లేదా గ్యాస్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

**4. ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ :** గుడ్డు తిన్న వెంటనే ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ తాగితే సమస్యలను కలిగిస్తుంది. ఇది శరీరంలో ఫాస్పరస్, కాల్షియం లాంటి ఖనిజాల సమతుల్యతను దెబ్బతీసే అవకాశం ఉంది.

**5.చక్కెర అధికంగా ఉండే ఆహారాలు :** గుడ్డు తిన్న వెంటనే చాక్లెట్స్, కేకులు, లేదా ఇతర షుగర్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం అనారోగ్యకరం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అసమతుల్యంగా మార్చి జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

**6. మసాలా పదార్థాలు :** కోడిగుడ్డు తిన్న తర్వాత మసాలా అధికంగా ఉన్న ఆహారాలను తినడం జీర్ణక్రియకు హానికరం. గుడ్డుతో పాటు పచ్చిమిర్చి, ఎండుమిరప పౌడర్ వంటి పదార్థాలు తీసుకుంటే గ్యాస్, అసిడిటీ సమస్యలు అధికమవుతాయి.

**7. చల్లని నీరు :** గుడ్డు తిన్న వెంటనే చల్లని నీటిని తాగడం శరీరానికి హాని చేస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తూ కడుపు నొప్పి , అజీర్ణ సమస్యలకు దారితీస్తుంది.

**ఎందుకు ఈ ఆహారాలను తీసుకోవద్దు?**

కోడిగుడ్డులోని ప్రోటీన్ జీర్ణమవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది. విభిన్న రకాల ఆహారాలను కలిపి తీసుకోవడం జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. కొన్ని ఆహారాలు గుడ్లతో కలిపి తింటే ఫుడ్ పాయిజనింగ్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కోడిగుడ్డు తిన్న తర్వాత కొన్ని ఆహారాలపై శరీరం ప్రతికూలంగా స్పందించి అలర్జీ కారణం కావచ్చు. కోడిగుడ్డులోని పోషకాలు శరీర వేడిని పెంచుతాయి. అదే సమయంలో కొన్ని ఆహారాలు చల్లదనాన్ని కలిగిస్తాయి, ఇది శరీరంలోని సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది.

**సురక్షితమైన పద్ధతులు :** కోడిగుడ్డు తిన్న 1–2 గంటల తర్వాత మాత్రమే ఇతర ఆహారాలను తీసుకోవడం మంచిది. సహజ శక్తిని అందించే తాజా నీళ్లు లేదా గోరువెచ్చని నీరు తీసుకోవడం శ్రేయస్కరం. గుడ్డుతో పాటుగా తేలికైన ఆహారాన్ని తీసుకోవడం శరీరానికి మేలు చేస్తుంది.కోడిగుడ్డు తిన్న తర్వాత ఏ ఆహారాలను తీసుకోవాలో తెలిశాక,వాటిని దూరంగా ఉంచడం ద్వారా ఆరోగ్య సమస్యలు నివారించవచ్చు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం మాత్రమే కాకుండా,శరీరానికి సౌకర్యాన్ని కలిగించడంలో కూడా ఉపయోగపడుతుంది. ఆహారపు అలవాట్లను సరైన పద్ధతిలో పాటించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి.

# ఉసిరికాయను తేనెలో నానబెట్టి ఉదయాన్నే తింటే?

ఉసిరికాయ - తేనె ఈ రెండూ ఆయుర్వేదంలో ప్రత్యేకమైన స్థానాన్ని ఆక్రమించిన రెండు సహజసిద్ధమైన పదార్థాలు. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఉసిరి కాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఈ రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి ఎన్నో రకాలుగా మేలు జరుగుతుంది.

**ఉసిరికాయ– తేనె కలిపి తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

రోగ నిరోధక శక్తి పెంపు: ఉసిరికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. తేనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని హానికరమైన రేడికల్స్‌ను తొలగించి, రోగ నిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి.

జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది: ఉసిరికాయ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తేనెలో ఉండే ఎంజైమ్‌లు ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడతాయి. ఈ రెండింటి కలయిక జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గించి, ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థను నిర్వహించడంలో సహాయపడుతుంది.

చర్మాన్ని ఆరోగ్యం: ఉసిరికాయలో ఉండే విటమిన్ సి చర్మాన్ని మరమ్మతు చేయడంలో సహాయపడుతుంది. తేనె చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసి, మృదువుగా చేస్తుంది. ఈ రెండింటి కలయిక ముడతలు, మచ్చలు వంటి చర్మ సమస్యలను తగ్గించి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

**గుండె ఆరోగ్యం:** ఉసిరికాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె జబ్బులను నివారించడంలో సహాయపడతాయి. తేనె కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తుంది: ఉసిరికాయ - తేనె కలిపి తీసుకోవడం వల్ల ఆస్తమా,బ్రాంకైటిస్ వంటి శ్వాస కోశ సమస్యలు తగ్గుతాయి. ఉసిరికాయలో ఇనుము పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. ఉసిరికాయ కళ్ళ ఆరోగ్యానికి మంచిది. ఇది కళ్ళ దృష్టిని మెరుగుపరుస్తుంది.

**శక్తిని పెంచుతుంది:** తేనె శరీరానికి త్వరిత శక్తిని అందిస్తుంది. ఉసిరికాయ శరీరాన్ని శక్తివంతంగా చేస్తుంది. ఈ రెండింటి కలయిక శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది.

**ఉపయోగించే విధానం :** రాత్రి పూట ఉసిరికాయను తేనెలో నానబెట్టి ప్రతి రోజూ ఉదయాన్నే తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలామంచిది. అదేవిధంగా ప్రతి రోజు ఉదయం ఒక చెంచా ఉసిరి రసం , ఒక చెంచా తేనెను కలిపి తీసుకోవచ్చు. లేదా ఉసిరికాయ పొడిని తేనెలో కలిపి తీసుకోవచ్చు. ఉసిరికాయ ముక్కలను తేనెలో నానబెట్టి తీసుకోవచ్చు. ప్రతి ఒక్కరి శరీరం ఒక్కటే కాదు. కాబట్టి, ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. తేనెను ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఇవ్వకూడదు. మధుమేహం ఉన్నవారు తేనెను తీసుకునే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి.



# నా జాతకమే శాసనం... 2025లో ఈ రాశులకు తిరుగులేదు: పండిట్ కల్కిరామ్



నవగ్రహాల్లో కీలక గ్రహమైన శనిదేవుడు న్యాయదేవత. చేసిన కర్మలను బట్టి ఫలితాలను ప్రసాదిస్తుంటాడు. మంచి చేస్తే మంచి ఫలితాలను, చెడు చేస్తే ఆ చెడు కర్మల ప్రకారం ఫలితాలను ప్రసాదిస్తుంటాడు. శనివారం అనేది సనాతన ధర్మం ప్రకారం ఆయనకు అంకితం చేయబడింది. ఆరోజు ఆయన్ను పూజిస్తే, ఆయనకు నల్ల నువ్వులు, నువ్వుల నూనెతో అభిషేకిస్తే విజయాలు తథ్యమని పండిట్ కల్కి రామ్ చెబుతున్నారు. ఆయన ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యకు చెందిన ప్రముఖ జ్యోతిష్యుడు. 2025 మార్చి 29వ తేదీన శని మీనరాశిలోకి సంచారం చేస్తాడు. మొత్తం 12 రాశులపై ఈ ప్రభావం ఉంటున్నప్పటికీ కొన్ని రాశులవారు మాత్రం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. పండిట్ కల్కిరామ్ అభిప్రాయం ప్రకారం మూడు రాశులకు అదృష్టం పూర్తిగా మారిపోతోంది. వారికి ఒకరకంగా ఇది వరంలాంటి సమయం అని చెప్పొచ్చన్నారు.

**కర్కాటకం :** శనిదేవుడి దయవల్ల వీరికి ఉన్న కష్టాలన్నీ తొలగిపోతాయి. ఆర్థికంగా కొత్త అవకాశాలు తలుపు తడతాయి. కొంతకాలంగా పని జరగకుండా పెండింగ్ లో ఉండిపోయిన పనులన్నీ తిరిగి ప్రారంభమవుతాయి. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా వీరికి గౌరవం పెరగడంతోపాటు సమాజంలో హోదా లభిస్తుంది. కీర్తిప్రతిష్టలు పెరుగుతాయి. అదనపు ఆదాయానికి మార్గాలు తెరుచుకుంటా యి.దాంపత్య జీవితంలో ఉన్న చిన్న చిన్న మనస్పర్థలన్నీ తొలగిపోతాయి.

**వృశ్చికం :** ఈ రాశివారికి ఈ సమయం ఎంతో అద్భుతమైందని చెప్పొచ్చు. శుభకార్యాలు జరుగుతాయి. కుటుంబంలో సంతోషకరమైన వాతావరణం నెలకొంటుంది. కొత్త అవకాశాలు తలుపు తడతాయి. గతంలో పెట్టిన పెట్టుబడుల నుంచి లాభాలను అందుకుంటారు. ఆధ్యాత్మిక పరమైన కార్యక్రమాలపట్ల ఆసక్తి చూపిస్తారు. కుటుంబ సభ్యులతో కలిసి తీర్థయాత్రలు చేస్తారు. ఆదాయం బాగుంటుంది.

**మకరం :** గతంలో నిలిచిపోయిన మీ డబ్బు ఈ సమయంలో తిరిగి చేతికి అందుతుంది. తల్లి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. కొత్త పనులు ప్రారంభించడానికి కూడా ఇది అనువైన సమయం. శనిదేవుడి సంచారంవల్ల వీరికి విశేషమైన అనుకూలతలు కలుగుతాయి. శనివారం నాడు హనుమాన్ చాలీసా పఠనం చేయడంతోపాటు నీలం వస్త్రాలు ధరించండి. నల్ల నువ్వుల నూనెతో దీపం వెలిగించడంవల్ల శుభం కలుగుతుంది.

# చలికాలం అని వేడినీటి స్నానం చేస్తున్నారా?



చలికాలంలో చలిగా ఉంటుందని దాదాపుగా అందరూ వేడినీటి స్నానం చేస్తుంటారు. అయితే వేడినీటి స్నానం చేయడం మంచిదేకానీ దీనివల్ల లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయి.ఆయుర్వేద వైద్యులు చెబుతున్నదాని ప్రకారం ఏ కాలమైనా చన్నీళ్ల స్నానం ఎంత ఎక్కువసేపు చేస్తే అంత మంచిది. అయితే చలికాలంలో చలిని భరించలేనివారు వేడినీటితో చేస్తారు. దీనివల్ల కలిగే లాభాలు, నష్టాలను తెలుసుకుందాం.

**వేడినీటి స్నానం చేయడం వల్ల కలిగే లాభాలు :**

శరీరం వేడెక్కుతుంది: చలికాలంలో శరీరం వేడెక్కడానికి ఇది సహాయపడుతుంది.

కండరాల నొప్పులు తగ్గడం: వేడి నీరు కండరాలను సడలిస్తుంది.

మనశ్శాంతి: వేడినీటి స్నానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది.

నిద్ర మెరుగుపడుతుంది: వేడి నీరు నిద్రను ప్రేరేపిస్తుంది.

**వేడినీటి స్నానం చేయడం వల్ల కలిగే నష్టాలు:**

చర్మం పొడిబారడం: వేడి నీరు చర్మంలోని నూనెను తీసేసి పొడిగా చేస్తుంది. దీనివల్ల దురద, చికాకు, పగుళ్ళు ఏర్పడతాయి.

చర్మం ఎర్రబడటం: అధిక ఉష్ణోగ్రత చర్మాన్ని ఎర్రబడేలా చేస్తుంది.

చర్మం దురద: చర్మం పొడిబారడం వల్ల దురద రావచ్చు.

చర్మం చికాకు: కొంతమందికి వేడి నీటివల్ల అలర్జీ వస్తుంది.

జుట్టు పాడవుతుంది: వేడి నీరు జుట్టును పొడిగా చేసి, జుట్టు రాలడానికి కారణమవుతుంది.

కండరాల నొప్పులు: వేడి నీరు కండరాలను సడలిస్తుంది. కానీ అధికంగా వేడి నీటిని ఉపయోగించడం వల్ల కండరాలు బిగుతుగా మారి నొప్పులు వస్తాయి.

గుండెకు సంబంధించిన సమస్యలు: వేడి నీటి స్నానం వల్ల గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నవారికి అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది.

గోరువెచ్చని నీరు వాడాలి

గోరువెచ్చని నీరు: చాలా వేడి నీరు కాకుండా, గోరువెచ్చని నీరు స్నానానికి ఉపయోగించడం మంచిది.

మాయిశ్చరైజర్: స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. అధిక సమయం వేడినీటిలో ఉండొద్దు. అయితే చర్మ సమస్యలు ఉన్నవారు వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

# నిద్రపోయే ముందు గ్లాసు వేడి నీళ్లు తాగితే చాలు.. మీ శరీరంలో ఊహించని మార్పులు తథ్యం!



వేడి నీళ్లు తాగడం మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా రాత్రి నిద్రపోయే ముందు వేడి నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది మన పూర్వీకుల నుండి వస్తున్న ఒక సాంప్రదాయం. ఈ ఆచారం వెనుక శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయి. ఇది జీర్ణవ్యవస్థ మెరుగుపరుస్తుంది, శరీర శుభ్రత, మెరుగైన నిద్రను, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. దీన్ని దైనందిన అలవాటుగా చేసుకుంటే మీ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది.

**1. జీర్ణశక్తి మెరుగుపరుస్తుంది :** వేడి నీరు జీర్ణవ్యవస్థను స్నిగ్ధంగా ఉంచడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత వేడి నీరు తాగడం ఆహారం సులభంగా జీర్ణమవ్వడానికి ఉపయోగపడుతుంది. ఇది అసిడిటీ, అపచయం, గ్యాస్ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

**2. శరీర డిటాక్సిఫికేషన్ :** వేడి నీరు శరీరంలో ఉన్న విషపదార్థాలను బయటకు తీయడంలో సహాయపడుతుంది. నిద్రకు ముందు వేడి నీటిని తాగడం ద్వారా రాత్రంతా శరీరం శుభ్రపరచే ప్రక్రియ చురుకుగా సాగుతుంది. తద్వారా శరీరం ఆరోగ్యవంతంగా ఉంటుంది.

**3. మెరుగైన నిద్ర :** వేడి నీరు శరీరాన్ని సేదతీరి చేస్తుంది. ఇది కండరాల ఉపశమనానికి తోడ్పడుతుంది, తద్వారా నిద్రలో రాత్రంతా ప్రశాంతత పొందవచ్చు. ఆందోళన లేదా ఒత్తిడి ఉన్నప్పుడు వేడి నీటిని తాగడం అనేది నిద్రను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

**4. బరువు తగ్గడంలో సహాయం :** వేడి నీరు మెటబాలిజాన్ని వేగవంతం చేస్తుంది. రాత్రి వేడి నీటిని తాగడం శరీరంలో కొవ్వు కరుగుదలకు సహాయపడుతుంది. ఇది ఆకలిని నియంత్రించడం ద్వారా తిన్న ఆహారాన్ని సమతుల్యంగా శరీరం పచించుకునేలా చేస్తుంది.

**5. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది :** వేడి నీరు అతిసున్నితమైన జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. రాత్రి వేడి నీరు తాగడం మలబద్ధకాన్ని తగ్గించడంలో మరియు మరునాడు తెల్లవారుజామున శుభ్రత సులభంగా జరగడంలో సహాయపడుతుంది.

**6. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది**

వేడి నీరు రక్తనాళాలను విస్తరించి, రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, రాత్రి సమయంలో శరీరానికి సరైన ఆక్సిజన్ సరఫరా కల్పించడంలో సహాయపడుతుంది.

**7. చర్మానికి మేలు**

వేడి నీరు చర్మానికి ఆంతరంగిక శుభ్రతను అందిస్తుంది. రాత్రి వేడి నీటిని తాగడం ద్వారా చర్మానికి తేమ అందుతుంది, అలాగే చర్మం ప్రకాశవంతంగా, ఆరోగ్యవంతంగా కనిపిస్తుంది.

**8. గ్లాండ్ ఫంక్షన్‌లో సహాయపడుతుంది**

వేడి నీరు గ్లాండ్‌ల పనితీరును మెరుగుపరచడంలో సహాయ పడుతుంది. ఇది ముఖ్యంగా థైరాయిడ్ గ్లాండ్, అదేసమయంలో ఇతర ముఖ్యమైన హార్మోన్ ఉత్పత్తిని సమతుల్యం చేస్తుంది.

**వేడి నీరు తాగే పద్ధతి – జాగ్రత్తలు**

నీటిని సుమారు 40–50°Cచల్లబడిన తర్వాత తాగాలి. వేడి నీటిలో లెమన్ జ్యూస్ లేదా తేనె కలపడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. నీరు తాగిన తర్వాత వెంటనే పడుకోకుండా కొన్ని నిమిషాలు కూర్చోవడం మంచిది. నీరు అత్యధిక వేడి ఉండకూడదు, అది నోటికి లేదా జీర్ణవ్యవస్థకు హాని చేస్తుంది. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవాలి.వేడి నీటిని అధిక పరిమాణంలో తాగడం కూడా శరీరానికి ఇబ్బందిని కలిగించవచ్చు.

# భోజనం తర్వాత సోంపు గింజలు నమిలి తింటున్నారా?



సోంపు భారతీయ వంటకాల్లో మాత్రమే కాకుండా ఆయుర్వేదం లోనూ ప్రత్యేక స్థానం పొందిన ఔషధ గుణాల కలిగిన గింజలు. భోజనం తర్వాత సోంపు నమిలి తినడం అనేది భారతీయ సంప్రదాయంలో చాలా సాధారణంగా కనిపిస్తుంది.ఇది కేవలం నోటి రుచిని పెంచడంలో కాకుండా ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం మాత్రమే కాకుండా, శరీర ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. దీన్ని మీ దైనందిన ఆహారపు అలవాటులో చేర్చుకుని ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందండి.

**1. జీర్ణశక్తి మెరుగుపరుస్తుంది :** సోంపు గింజల్లో ఉన్న నేచురల్ ఆయిల్‌లు, ముఖ్యంగా "అనెథోల్," జీర్ణవ్యవస్థను ఉద్దీపనం చేస్తాయి. భోజనం తర్వాత సోంపు నమిలి తినడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఇది గ్యాస్, అపచయం, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

**2. నోటి చెడు వాసన నివారణ :** సోంపు గింజలు తినడం ద్వారా నోటిలో తాజాదనాన్ని పొందవచ్చు. ఇవి నోటిలోని బ్యాక్టీరియాలను నివారించి చెడు వాసనను తొలగిస్తాయి. అందుకే, భోజనం తర్వాత రెస్టారెంట్లలో సోంపును అందించడం సాధారణం.

**3. రక్తశుద్ధి :** సోంపు గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల రక్తాన్ని శుద్ధి చేస్తాయి. సోంపులోని ఎసెన్షియల్ ఆయిల్‌లు శరీరంలో విషపదార్థాలను తొలగించడంలో సహాయపడతాయి, ఫలితంగా చర్మం కాంతివంతంగా మారుతుంది.

**4. రక్తపోటు నియంత్రణ :** సోంపు గింజలు పొటాషియం సమృద్ధిగా కలిగి ఉంటాయి, ఇది రక్తనాళాలను విశ్రాంతి చేయడం ద్వారా రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత సోంపు తినడం హైపర్‌టెన్షన్ ఉన్నవారికి అనుకూలంగా ఉంటుంది.

**5. శక్తిని పెంచడం :** సోంపు గింజలు శరీరానికి చల్లదనాన్ని అందిస్తాయి. వేసవి కాలంలో సోంపు నీటిలో నానబెట్టిన తరువాత తాగడం లేదా నమిలి తినడం ద్వారా శరీర తాపాన్ని తగ్గించవచ్చు. సోంపులో అధికంగా ఉండే ఖనిజాలు, ముఖ్యంగా ఐరన్, శరీరంలో హీమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడతాయి. ఇది శరీరానికి శక్తినిచ్చి అలసటను తగ్గిస్తుంది.

**6. హార్మోన్ల సమతుల్యత :** సోంపు గింజలలో ఫైటోఎస్ట్రోజెన్లు ఉంటాయి, ఇవి హార్మోన్ల సమతుల్యతను ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా మహిళలకు సోంపు తినడం పీరియడ్స్ లోనూ మెనోపాజ్ సమయంలోనూ ఉపశమనం ఇస్తుంది.

**7. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది :** సోంపు గింజల్లోని యాంటీ ఆక్సిడెంట్లు , డైట్ ఫైబర్ గుండె సంబంధిత వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.

**8. బరువు తగ్గడం :** సోంపు గింజలలోని ఫైబర్ ఆకలిని తగ్గిస్తుంది, ఫలితంగా అధిక ఆహారం తినకుండా నియంత్రణలో ఉంచుతుంది. ఇది మెటబాలిజాన్ని వేగవంతం చేస్తూ బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**9. రోగనిరోధక శక్తి పెంపు :** సోంపు గింజల్లో విటమిన్ C,యాంటీ ఆక్సిడెంట్లు మరియు ఇతర పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి శరీరాన్ని వైరస్లు, బ్యాక్టీరియా తదితర వ్యాధికారకాలు నుంచి రక్షిస్తాయి. సోంపు గింజలు రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తాయి. సోంపులో గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉండటంతో ఇది మధుమేహం ఉన్నవారికి అనుకూలంగా ఉంటుంది.

**సోంపు తినే పద్ధతి :** భోజనం తర్వాత కొన్ని సోంపు గింజలను నమిలి తినాలి. సోంపు పౌడర్‌ను నీటిలో కలిపి తీసుకోవచ్చు. వేసవి కాలంలో సోంపు నీటిలో నానబెట్టి, ఆ నీటిని తాగడం మంచిది. సోంపు గింజలను అధిక పరిమాణంలో తీసుకోవడం మంచిది కాదు. గర్భిణీ స్త్రీలు లేదా ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుని సలహా తీసుకోవాలి.

# నేను ఆ బ్యాచ్ కాదు.. నెటిజన్‌కు నిధి అగర్వాల్ సమాధానం



'సవ్యసాచి', 'మిస్టర్ మజ్ను' తదితర చిత్రాలతో అలరించిన హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ భామ అగ్ర నటుడు పవన్ కల్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే.అదే 'హరిహర వీరమల్లు'. ఈ సినిమాతోపాటు ప్రభాస్ సరసన 'ది రాజాసాబ్' లోనూ నటిస్తున్నారు. తాజాగా 'ఎక్స్' వేదికగా అభిమానులతో ముచ్చటించారు. ఈ క్రమంలో.. 'మీకు తెలుగు వచ్చా మేడమ్?' అని ఓ నెటిజన్ అడగ్గా ఆమె స్పందించారు. 'వస్తుందండీ.. ఎందుకు సందేహం? 'అందరికీ నమస్కారం' అని చెప్పే బ్యాచ్ కాదు నేను' అని సమాధానమిచ్చారు.

క్రేజీ కాంబినేషన్: చిరంజీవి మూవీ కోసం నాని.. దర్శకుడు ఎవరంటే?

'ది రాజాసాబ్' సెట్స్‌లో ఫన్నీ మూమెంట్స్ ఉన్నాయా?

నిధి: చాలా ఉన్నాయి. చిత్ర బృందం.. బీటీఎస్ (మేకింగ్ వీడియోలు) వీడియోలు రిలీజ్ చేస్తుందనుకుంటున్నా.

పవన్ కల్యాణ్‌తో తీసుకున్న సెల్ఫీ షేర్ చేస్తారా?

నిధి: నిన్ననే సెల్ఫీ తీసుకున్నా. త్వరలో పోస్ట్ చేస్తా.

పవన్ కల్యాణ్ గురించి ఒక్క మాటలో..

నిధి: దయ కలిగిన వారు. లెజెండ్, పవర్‌ఫుల్ కళ్లు.. ఇలా ఆయన గురించి చాలా చెప్పొచ్చు. ఒక్క మాటలో అంటే కష్టం.

ప్రభాస్ గురించి చెబుతారా?

నిధి: ప్రభాస్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉంది. అందరూ ఆయన్ను ఎందుకు డార్లింగ్ అంటారో ఈ సినిమాతో తెలిసింది.

'హరిహర వీరమల్లు'లోని మీ పాత్ర ఎలా ఉండనుంది?

నిధి: ఇందులో నేను పంచమిగా నటించా. నటిగా నాలోని పలు కోణాలు ఆవిష్కరించే అవకాశం లభించింది.

హరిహర వీరమల్లు'లో లవ్‌ట్రాక్ ఎలా ఉంటుంది?

నిధి: వీర– పంచమి ప్రేమకథ బాగుంటుంది.

'హరిహర వీరమల్లు' పార్ట్ 2 ఎప్పుడు?

నిధి: మీరు అనుకున్న టైమ్ కంటే ముందే వస్తుంది.

మీరు ఒంటరిగా హారర్ మూవీస్ చూస్తారా?

నిధి: ఎప్పుడూ చూడలేదు. ఎవరైనా తోడుంటేనే చూసేదాన్ని. అందుకే 'ది రాజాసాబ్' చేసేందుకు మీ కుటుంబ సభ్యులతో కలిసి రండి చూద్దాం.


నాని గురించి ఏమైనా చెబుతారా?

నిధి: ప్రతిభావంతుడైన నటుడు. మంచి కథలు ఎంపిక చేసుకుంటారు.

దేనికి అధిక ప్రాధాన్యం ఇస్తారు?

నిధి: ప్రశాంతత.

# 'పుష్ప 2' మరో రికార్డు.. అడ్వాన్స్ బుకింగ్స్‌లో ఎన్ని కోట్లు రాబట్టిందంటే?



విడుదలకు ముందు ఇప్పటికే పలు రికార్డులు సృష్టించిన 'పుష్ప 2'మరో రేర్ ఫీట్ సాధించింది.ప్రపంచవ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే రూ.100కోట్లకుపై గా కలెక్షన్స్ రాబట్టింది.సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేసింది.ఈ సినిమా గురువారం విడుదల కానున్న సంగతి తెలిసిందే.బుధవారం రాత్రి ప్రీమియర్ షోల తో 'పుష్ప'రాజ్ సందడి ప్రారంభం కానుంది.దర్శకుడు సుకుమార్ ఈసారి అల్లు అర్జున్‌ను ఏ రేంజ్‌లో చూపించి ఉంటారా? అని సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రచార చిత్రాలు, పాటలు అంచనాలు రెట్టింపు చేశాయి. అందుకే బుకింగ్స్ ఓపెన్ చేసిన గంటల్లోనే టికెట్లు శరవేగంగా అమ్ముడుపోయాయి. బుక్సింగ్స్ ప్రారంభంకాక ముందు 'బుక్ మై షో'లో 1ం మిలియన్, 'పేటీఎం'లో 1.3ం మిలియన్ హిట్స్ వచ్చాయి. ఈ స్థాయిలో లైక్స్ రావడం విశేషం. 80 దేశాల్లో, 6 భాషల్లో, 12వేలకుపైగా స్క్రీన్స్‌లో ప్రదర్శితం కానున్న తొలి సినిమా ఇదే. 7 ఫార్మాట్లలో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు ప్రకటించారుగానీ 3డీ వెర్షన్‌లో రిలీజ్ కావట్లేదని తాజా సమాచారం.

# ధిక్కారాల కన్నా.. అధికారానికే పవర్!



ఈ క్రిస్మస్‌కి 'యుఐ ది మూవీ'తో ప్రేక్షకుల్ని పలకరించనున్నారు ఉపేంద్ర. ఇది ఆయన హీరోగా నటిస్తూ.. స్వయంగా తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రం.జి.మనోహరన్, శ్రీకాంత్ కేపీ సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం వార్నర్ పేరుతో గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇది 2040లో జరిగే కథ.గ్లోబల్ వార్మింగ్, కొవిడ్–19, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, యుద్ధం తదితర ప్రభావాలతో సమాజం వినాశకర పరిస్థితుల్లో ఉంటుంది. ట్రైలర్ ఆఖర్లో కొందరు నిరసనకారులు "ధిక్కారం.. ధిక్కారం" అంటూ నినాదాలు చేస్తుండగా.. "ఈ ధిక్కారాల కన్నా నా అధికారానికి పవరెక్కువ" అంటూ ఉపేంద్ర కోపంతో వాళ్లను పిట్టల్లా కాల్చేయడం ఆసక్తిరేకెత్తించింది.

# ఛత్రపతి శివాజీగా రిషబ్ శెట్టి.. కొత్త ప్రాజెక్ట్ వివరాలివే..



వైవిధ్యమైన పాత్రలు ఎంచుకోవడంలో ముందుంటారు సినీ హీరో రిషబ్ శెట్టి. ఆయన దర్శకత్వంలోని సినిమాలైనా.. ఆయన ఎంచుకునే పాత్రలైనా చాలా కొత్తగా ఉంటాయి.తాజాగా ఆయన మరో గొప్ప పాత్రతో అలరించేందుకు సిద్ధమయ్యారు. ఛత్రపతి శివాజీ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కనున్న చిత్రంలో ప్రధాన పాత్రలో నటించనున్నారు. దీనిపై రిషబ్ స్పందిస్తూ ఈ సినిమాలో నటించడం గర్వంగా ఉందన్నారు.ఛత్రపతి శివాజీ జీవితానికి సంబంధించిన విశేషాలతో సందీప్ సింగ్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఛత్రపతి శివాజీ మహారాజ్'. ప్రపంచవ్యాప్తంగా 2027 జనవరి 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీనిపై రిషబ్ మాట్లాడుతూ.. 'ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో నటిస్తున్నందుకు గౌరవంగా, గర్వంగా ఉంది. ఇది కేవలం సినిమా మాత్రమే కాదు. అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన శక్తిమంతమైన వ్యక్తి చరిత్ర. ఇలాంటి యోధుడి చరిత్రను సినిమాగా తీసుకురావాలనేది గొప్ప ఆలోచన. ఈ యాక్షన్ డ్రామా కోసం సిద్ధంగా ఉండండి. అద్భుతమైన సినిమాటిక్ అనుభవం కోసమే కాదు.. శివాజీ గురించి ఇప్పటివరకు తెలియని కథలను కూడా తెలుసుకోవడానికి రెడీగా ఉండండి' అని పోస్ట్‌లో పేర్కొన్నారు.ఈ పోస్టర్ వైరల్ అవుతుండగా రిషబ్ సినిమాల ఎంపికపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇప్పటికే 'కాంతార'తో తన ప్రతిభను ప్రపంచానికి చెప్పిన ఈ హీరో భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు సృష్టించేందుకు సిద్ధమవుతున్నారు అని అనుకుంటున్నారు 'జై హనుమాన్' సినిమాలో రిషబ్ హనుమంతుడిగా కనిపించనున్న విషయం తెలిసిందే. తేజ సజ్జా హీరోగా దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్'కు సీక్వెల్‌గా రానున్న 'జై హనుమాన్'లో రిషబ్ హనుమంతుడిగా కనిపించనున్నారు. ఈ సీక్వెల్ 'హనుమాన్'కి మించి ఉంటుందని.. హనుమంతుడి పాత్రకు అధిక ప్రాధాన్యం ఉంటుందని దర్శకుడు చెప్పడంతో రిషబ్ పాత్ర గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. దీనితో పాటు 'కాంతార' ప్రీక్వెల్‌తోనూ రిషబ్ శెట్టి బిజీగా ఉన్నారు.

# అందం కాదు బాసూ టాలెంట్ ఉంటే హాలీవుడ్ అయినా సలాం కొట్టాల్సిందే!



టాలెంట్ ఉంటే హ్యాండ్సమ్, క్రేజీ బాయ్ లాంటి ట్యాగ్స్ అవసరం లేదని ప్రూవ్ చేసిన యాక్టర్ యోగి బాబు. ఎగతాళి చేసిన తన రూపాన్నే ఆయుధంగా మలుచుకుని యోధుడిగా మారి సినిమా అనే యుద్ధంలో విన్ అయ్యాడు.అవమానాలను స్టెప్పింగ్ సోన్స్‌గా వేసుకుని స్టార్ కమెడియన్ కమ్ హీరోగా ఎదిగాడు. ఈ అన్ ప్రిడక్టబుల్ జర్నీలో మరో హయ్యర్ స్టెప్ వేస్తున్నాడు.తెరపై కనిపించగానే మొహంపై స్మైల్ వచ్చిందంటే.. అది కచ్చితంగా బ్రహ్మానందమే. ఆ ప్లేసును రీసెంట్లీ ఆక్యుపై చేశాడు యోగి బాబు. ఆయన టైం, టైమింగ్ సింప్లీ సూపర్బ్. ఫేస్, ఫిజిక్ ఎలా ఉన్నా.. యాక్టింగ్‌తోనే కడుపుబ్బా నవ్వించడమే ఆయన టార్గెట్. ఆవారాతో స్టార్టైన కెరీర్.. కొలమావు కోకిలతో పీక్స్‌కు చేరింది. కమెడియన్ నుండి నౌ హీరోగానూ ప్రూవ్ చేసుకుంటున్నాడు. కేవలం తమిళ ఆడియన్స్‌కు మాత్రమే కాదు.. డబ్బింగ్ సినిమాలతో ఓవరాల్ అన్ని ఇండస్ట్రీల్లో పాపులారిటీ దక్కించుకున్న యోగి బాబు.. మరో మైలు రాయిని తన ఖాతాలో వేసుకున్నాడు.చెన్నై ఎక్స్ ప్రెస్‌తో బాలీవుడ్, రీసెంట్ హిట్ గురువాయుర్ అంబలనడయిల్‌తో మాలీవుడ్ లో సక్సెసైన ఈ స్టార్ కమెడియన్.. త్వరలో టాలీవుడ్‌లో తెరగేట్రం చేస్తున్నాడు. డార్లింగ్ ప్రభాస్– మారుతి కాంబోలో వస్తున్న రాజా సాబ్‌లో కితకితలు పెట్టేందుకు ఫిక్స్ అయ్యాడు. ఇవే కాదు.. ఓ రేర్ ఫీట్ టచ్ చేశాడు. యోగి బాబు హాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ట్రాప్ సిటీ హాలీవుడ్ మూవీలో ర్యాపర్‌గా కనిపించబోతున్నాడు. రీసెంట్లీ ట్రాప్ సిటీ ట్రైలర్ రిలీజ్ చేయగా.. స్టెప్స్ వేస్తూ న్యూ లుక్స్‌లో షాకిచ్చాడు యోగి.టెల్ కే గణేశన్ డైరెక్షన్‌లో.. కైబా ఫిల్మ్స్ బ్యానర్ పై తెరకెక్కుతోన్న ఈ మూవీలో జీవి ప్రకాష్..నెపోలియన్ లాంటి స్టార్స్ యాక్ట్ చేస్తున్నారు. ఛాలెంజింగ్ మ్యూజిక్ ఇండస్ట్రీలో ఓ యువ ఆర్టిస్ట్ చేసే పోరాటం ఆధారంగా ట్రాప్ సిటీ తెరకెక్కుతోంది. తిరుచ్చిలో పుట్టి పెరిగిన టెల్ కే గణేశన్.. హయ్యర్ స్టడీస్ కోసం అమెరికా వెళ్లి అక్కడే ఓ వ్యాపార సంస్థను స్థాపించి.. నెక్స్ట్ హాలీవుడ్ నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టాడు. అంతర్జాతీయ వేదికలపై ఇండియన్ టాలెంట్ యాక్టర్లను యస్టాబ్లిష్ చేసేందుకు గణేశన్ కృషి చేస్తున్నాడు. గతంలో ఓమూవీలో నెపోలియన్‌ను పరిచయం చేసిన వెలుగులోకి తెచ్చేందుకు గణేశన్ కృషి చేస్తున్నాడు ఇందులో భాగంగానే ఇప్పుడు ఈ స్టార్ కమెడియన్ యోగి బాబును హాలీవుడ్ లోకి తీసుకెళుతున్నాడు. ఇండియన్ సినిమాలో నవ్వులు పువ్వులు పూయించిన యోగి బాబు.. హాలీవుడ్‌లో కూడా ప్రూవ్ చేసుకోవాలని ఆశిద్దాం.



# విరాట్ కోహ్లీకి గాయం? ఆందోళనలో అభిమానులు



ఆస్ట్రేలియా, భారత్ మధ్య డిసెంబర్ 6 నుంచి అడిలైడ్‌లో రెండో టెస్టు ప్రారంభంకానుంది.ఈ మ్యాచ్‌కు అడిలైడ్ చేరుకున్న టీమ్‌ఇండియా ప్రాక్టీస్‌లో నిమగ్నమైంది.అయితే, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మోకాలికి బ్యాండేజీ వేసుకుని కట్టుకుని ప్రాక్టీస్ చేశాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కోహ్లీ రెండో టెస్టులో ఆడతాడా? లేదా అని అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రాక్టీస్ సెషన్‌లో విరాట్ కుడి కాలు మోకాలి నొప్పితో కాస్త ఇబ్బందిపడినట్లు తెలుస్తోంది. దీంతో మెడికల్ టీమ్ వచ్చి చికిత్స చేసి అనంతరం మోకాలికి బ్యాండేజీ వేసినట్లు సమాచారం. ఒకవేళ కోహ్లీ మ్యాచ్‌కు దూరమైతే అది టీమ్‌ఇండియాకు పెద్దదెబ్బే. ఎందుకంటే అడిలైడ్ స్టేడియంలో విరాట్ కోహ్లీకి అద్భుతమైన రికార్డు ఉంది. టెస్టుల్లో ఇక్కడ 8 ఇన్నింగ్స్‌ల్లో 63.62 సగటుతో 509 రన్స్ చేశాడు. 2014లో జరిగిన మ్యాచ్‌లో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 115, సెకండ్ ఇన్నింగ్స్‌లో 141 చేశాడు.

# ఐపీఎల్ వేలంలో అన్‌సోల్డ్‌గా మిగిలి.. టీ20 క్రికెట్‌లో ప్రపంచ రికార్డు సృష్టించిన ఉర్విల్ పటేల్



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ లో గుజరాత్ ఓపెనర్ ఉర్విల్ పటేల్ సత్తాచాటుతున్నాడు.ఆరు రోజుల వ్యవధి లోనే రెండో సెంచరీ బాదాడు. మంగళవారం ఉత్తరాఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఉర్విల్ 36 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకున్నాడు. దీంతో 183 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 13.1 ఓవర్లలోనే ఛేదించింది. ఈ సెంచరీ ద్వారా ఉర్విల్ పటేల్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. టీ20 క్రికెట్‌లో 40 బంతులలోపే రెండు సెంచరీలు చేసిన తొలి ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఉర్విల్ గత వారం త్రిపురపై కేవలం 28 బంతుల్లోనే శతకం బాదిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే టీ20 క్రికెట్‌లో వేగవంతమైన సెంచరీ చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. భారత్ తరఫున టీ20ల్లో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు ఇప్పుడు ఉర్విల్ పటేల్ పేరిటే ఉంది. ఉత్తరాఖండ్‌తో మ్యాచ్‌లో ఉర్విల్ 41 బంతుల్లో 115 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ 26 ఏళ్ల బ్యాటర్ 8 ఫోర్లు, 11 సిక్స్‌లు బాది ప్రత్యర్థి జట్టు బౌలర్లకు చుక్కలు చూపించాడు.ఇటీవల ముగిసిన ఐపీఎల్ మెగా వేలంలో ఉర్విల్ అన్‌సోల్డ్‌గా మిగలడం గమనార్హం. కనీస ధర రూ.30 లక్షలతో వేలంలో బరిలో నిలిచిన ఈ క్రికెటర్‌ను కొనుగోలు చేయడానికి ఫ్రాంఛైజీలు ఆసక్తి చూపలేదు. అయితే, ఉర్విల్ పటేల్ ఐపీఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. బేస్ ధర రూ.20 లక్షలకు జట్టులో చేర్చుకుంది. కానీ, అతడికి ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. 2024 సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడిన ఉర్విల్.. 94 సగటుతో 295 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఏకంగా 25 సిక్స్‌లు బాది టాప్‌లో ఉన్నాడు.

# 'బుమ్రా వేలంలో ఉంటే ఐపీఎల్ జట్లకు రూ.520 కోట్లు కూడా సరిపోవు'



బోర్డర్–గావస్కర్ ట్రోఫీ సిరీస్ తొలి టెస్టుకు జస్‌ప్రీత్ బుమ్రా సారథ్యం వహించగా టీమ్‌ఇండియా కంగారులను చిత్తుగా ఓడించింది.కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ లేకుండా బరిలోకి దిగి ఆతిథ్య ఆస్ట్రేలియాను 295 పరుగులతో చిత్తు చేసి సిరీస్‌లో ఆధిక్యం సంపాదిస్తుందని ఎవరూ ఊహించి ఉండరు. కానీ, సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురై ఆత్మవిశ్వాసం కోల్పోయిన టీమ్‌ఇండియాను బుమ్రా అద్భుతంగా ముందుకు నడిపించాడు. తన అద్భుత బౌలింగ్ విన్యాసాలతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈనేపథ్యంలో అతడిపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. భారత మాజీ ఫాస్ట్‌బౌలర్, ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు కోచ్‌గా ఉన్న ఆశిశ్ నెహ్రా బుమ్రాని ప్రశంసించాడు. అతను ఐపీఎల్ వేలంలో బరిలో నిలిస్తే జట్లకు రూ.520 కోట్ల పర్స్ ఉన్నా సరిపోదని నెహ్రా పేర్కొన్నాడు."బౌలర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా చాలాసార్లు అద్భుతాలు చేశాడు. రోహిత్ శర్మ అందుబాటులో లేకపోవడంతో ఆస్ట్రేలియా టూర్‌లో మొదటి మ్యాచ్‌కు అతను కెప్టెన్‌గా ఉన్నాడు. సహజంగానే బుమ్రాపై మరింత ఒత్తిడి ఉండాలి. కానీ, బుమ్రా ఒత్తిడిని ఎదుర్కొన్న విధానం చాలా ప్రశంసనీయమైనది. న్యూజిలాండ్‌తో సొంత గడ్డపై 3–0తో వైట్‌వాష్ తర్వాత బుమ్రా జట్టును నడిపించిన తీరు అద్భుతంగా ఉంది. మీరు అతడిని ఓడించలేరు. బుమ్రా గనుక వేలంలో ఉంటే ఏదైనా అద్భుతమే జరిగి ఉండేది. అతను వేలం బరిలో ఉంటే ఐపీఎల్ జట్లకు రూ.520 కోట్ల పర్స్ కూడా సరిపోయేది కాదు' అని ఆశిశ్ నెహ్రా వివరించాడు.2013 నుంచి బుమ్రా ముంబయి ఇండియన్స్‌కు ఆడుతున్నాడు. అనతికాలంలోనే జట్టులో అతను కీలక ఆటగాడిగా మారిపోయాడు. తర్వాత ఒక్కసారి కూడా బుమ్రాను ముంబయి వేలంలోకి విడిచిపెట్టలేదు. 2025 మెగా వేలానికి ముందు జట్టుకు ఐదు టైటిళ్లు అందించిన రోహిత్‌ను కాదని తొలి ప్రాధాన్య ఆటగాడిగా బుమ్రాను రూ.18 కోట్లకు రిటైన్ చేసుకుంది. రోహిత్‌ను రూ.16.30 కోట్లకు అట్టిపెట్టుకుంది.

# 10 వికెట్ల తేడాతో జింబాబ్వేపై పాక్ గెలుపు..



సుఫియాన్ ముకీమ్ డేంజరస్ బౌలింగ్‌తో జింబాబ్వే జట్టును మట్టి కరిపించాడు. రెండో టీ20 మ్యాచ్‌లో పాకిస్తాన్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో మొదటి రెండు మ్యాచ్‌లు పాక్ గెలుపొందింది.దీంతో.. పాకిస్తాన్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. అజేయంగా 2–0 ఆధిక్యాన్ని కూడా సాధించింది. సల్మాన్ అగా సారథ్యంలో పాకిస్థాన్ తొలిసారి టీ20 సిరీస్‌ను గెలుచుకుంది.ఈ మ్యాచ్‌లో జింబాబ్వే టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసింది. ఈ క్రమంలో..12.5 ఓవర్లలో 57 పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ అత్యధికంగా 21 పరుగులు చేశాడు. టి మారుమణి 16 పరుగులు చేశాడు. వీరిద్దరూ మినహా జట్టులోని 9 మంది బ్యాట్స్‌మెన్లు రెండంకెల స్కోరును అందుకోలేకపోయారు. పాకిస్థాన్ తరఫున సుఫియాన్ అద్భుతంగా బౌలింగ్ చేసి 2.4 ఓవర్లలో 3 పరుగులిచ్చి 5 వికెట్లు తీశాడు. అబ్బాస్ అఫ్రిది రెండు వికెట్లు, అబ్రార్ అహ్మద్, కెప్టెన్ సల్మాన్ అఘా ఒక్కో వికెట్ తీశారు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918